









# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 3, జూన్ 2026 | 16 పేజీలు








**ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది.. మంత్రి సురేఖ**

**ఖిలా వరంగల్ కోటలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**అమరవీరులకు నివాళులు అర్పించిన రాష్ట్ర మంత్రులు**

2 లో

## హైదరాబాద్ తరహాలోని వరంగల్ అభివృద్ధి చేస్తాం..

**ఖిలా వరంగల్ జూన్ 2 ప్రభాతవార్త** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తరహాలో ఉమ్మడి వరంగల్ జిల్లాను అభివృద్ధి చేస్తామని జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరావు, మంత్రి కొండా సురేఖలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్‌లోని ఖిలా వరంగల్ ఖుష్‌మహల్ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రెవెన్యూ శాఖ మంత్రి జిల్లా ఇంచార్జి పొంగులేటి శ్రీనివాస రావులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరితో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ అంకిత్ కుమార్, డి ఎఫ్ ఓ నిఖిత అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు.

## కాళేశ్వరంలో దొంగలు...!?

- దొంగతనాలకు కేరాఫ్ అడ్రస్‌గా కాళేశ్వరం...
- అంత్యపుష్కరాలలో ఎల్ఈడి డూమ్ లైట్లు లూటీ...!
- మెయిన్ వైరు కత్తిరించి ఎల్ఈడి లైట్స్ దొంగిలించి..
- పథకం ప్రకారమే చోరీకి పాల్పడ్డ వైనం..!?
- అమర్చినవి 1200 దొంగిలించినవి 120...?
- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కాంట్రాక్టర్....!?

2 లో

**మహాదేవపూర్, జూన్ 2, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాలు 12 రోజులపాటు అత్యంత వైభవంగా జరిగాయి సరస్వతి అంత్య పుష్కరాల ముగింపు వేల సోమవారం రోజున అర్ధరాత్రి సమయంలో భారీ ఎల్ఈడి లైట్ల దొంగతనం తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే సరస్వతి అంత్య పుష్కరాలలో ఆన్లైన్ టెండర్ ద్వారా ఎల్ఈడి లైట్ల ఏర్పాటు టెండర్ ను కాంట్రాక్టర్ దక్కించుకున్నాడు.

# సరస్వతి అంత్య పుష్కరాలు...! అధికారుల అంచనాలకు తలకిందులు

- ఏర్పాట్లు బాగున్న ఆసక్తి చూపని ప్రజలు....
- అధికారుల లోపాలు వైఫల్యాలు....
- ఎండలతో సతమతమైన భక్తులు...
- భక్తులకు చల్లటి నీరు మజ్జిగ సరఫరాలో విఫలం...
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన నదిహారతి బాహుబలి సెట్టింగ్...

2 లో

**మహాదేవపూర్, జూన్ 2, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాలు అంతంత మాత్రంగానే కొనసాగాయి, అంత్య పుష్కరాలు పలు శాఖల అధికారుల అంచనాలను తలకిందులు చేశాయని చెప్పవచ్చు. అంత్య పుష్కరాలలో 40 లక్షలకు పైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరిస్తారనే వారి ఆలోచన బెడిసి కొట్టింది. దేవాదాయ రెవెన్యూ ఇరిగేషన్ శాఖల అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు.

# ఖిలా వరంగల్ కోటలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### అమరవీరులకు నివాళులు అర్పించిన రాష్ట్ర మంత్రులు

### హైదరాబాద్ తరహాలోని వరంగల్ అభివృద్ధి చేస్తాం..

### మంత్రి పొంగులేటి ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది.. మంత్రి సురేఖ



**ఖిలా వరంగల్ జూన్ 2** ప్రభాతవార్త రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తరహాలో ఉమ్మడి వరంగల్ జిల్లాను అభివృద్ధి చేస్తామని జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరావు, మంత్రి కొండా సురేఖలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్‌లోని ఖిలా వరంగల్ ఖుష్‌మహల్ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రెవెన్యూ శాఖ మంత్రి జిల్లా ఇంచార్జి పొంగులేటి శ్రీనివాస రావులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరితో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ అంకిత్ కుమార్, డి ఎఫ్ ఓ నిఖిత అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం ఖుష్‌మహల్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పతాకావిష్కరణ చేసి జిల్లా ప్రగతి సందేశాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబాలను, స్వాతంత్ర్య సమరయోధులను మంత్రులు సన్మానించారు. లబ్ధిదారులకు ఆస్తులు, ఆర్థిక సహాయం పంపిణీ చేశారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్, డీఎఫ్‌వో నిఖిత, అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులు పరిశీలించారు. పిడి మెప్మా విభాగం ద్వారా 102 స్వయం సహాయక సంఘాలకు 12 కోట్ల విలువైన బ్యాంక్ లింకేజీ చెక్కులను పంపిణీ చేశారు. డి.ఆర్.డి.ఎ శాఖ ఆధ్వర్యంలో 4 బ్యాంక్ లింకేజీ చెక్కులను అందజేయడంతో పాటు, స్నేహ గ్రూపులకు 11 సైకిళ్లను పంపిణీ చేశారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్లకు 75 వేల చొప్పున మొత్తం 8 సబ్సిడీ చెక్కులను అందజేశారు. డి.ఆర్.డి.ఎ శాఖ ద్వారా వయోజన విద్యకు సంబంధించిన ఉల్లాస్ సర్టిఫికేట్లను లబ్ధిదారులకు అందజేశారు. కాలుష్య నియంత్రణ మండలి నిర్వహించిన సమ్మర్ క్యాంపుల్లో పర్యావరణ పరిరక్షణలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ ప్రశంసా పత్రాలు బహుకరించారు. ఇందిరమ్మ ఇండ్లఖి పథకం రెండవ విడతలో ఇద్దరు లబ్ధిదారులు, అలాగే, 2బి.హెచ్.కె ఒక్కరికి ప్లాట్ల పంపిణీఖిలో ఒక్కరిని లబ్ధిదారునిగా ఎంపిక చేసి కేటాయింపు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సరస్వతి అంత్య పుష్కరాలు...! అధికారుల అంచనాలను తలకిందులు

### ఏర్పాట్లు బాగున్న ఆసక్తి చూపని ప్రజలు....

### అధికారుల లోపాలు వైఫల్యాలు....

### ఎండలతో సతమతమైన భక్తులు...

### భక్తులకు చల్లటి నీరు మజ్జిగ సరఫరాలో విఫలం...

### ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన నదిహారతి బాహుబలి సెట్టింగ్...

**మహాదేవపూర్, జూన్ 2,** ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాలు అంతంత మాత్రంగానే కొనసాగాయి, అంత్య పుష్కరాలు పలు శాఖల అధికారుల అంచనాలను తలకిందులు చేశాయని చెప్పవచ్చు. అంత్య పుష్కరాలలో 40 లక్షలకు పైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరిస్తారనే వారి ఆలోచన బెడిసి కొట్టింది. దేవాదాయ రెవెన్యూ ఇరిగేషన్ శాఖల అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లు బాగున్నా భక్తులు ఆసక్తి చూపలేకపోయారని స్పష్టమవుతుంది.

### వైఫల్యాలు లోపాలు....

సరస్వతి అంత్య పుష్కరాల నేపథ్యంలో దేవాదాయ శాఖ అధికారులు పుష్కరాలపై సరైన ప్రచారం నిర్వహించకపోవడం మైనస్ గా మారింది. పట్టణాలు గ్రామాల్లో పుష్కరాల సందడి కనిపించకపోవడంతో పుష్కరాలకు వచ్చిన కొంతమంది భక్తులు కాళేశ్వరంలో సరస్వతి అంత్యపుష్కరాలు ఉన్నాయనే విషయమే ప్రజలకు తెలియకుండా ఏర్పాట్లు చేశారని ఆశ్చర్యపడ్డారు. అధికారుల అంచనాలకు భిన్నంగా భక్తులు అంత్య పుష్కరాలపై పెద్దగా ఆసక్తి చూపలేదు.

### చల్లటి నీరు మజ్జిగ సరఫరాలో అధికారులు విఫలం...

సరస్వతి అంత్యపుష్కరాల పుణ్య స్నానాలు ఆచరించడానికి వచ్చిన భక్తులకు విపరీతమైన ఎండల కారణంగా భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చలివేంద్రాలు ఏర్పాటు చేసిన ఉపయోగం లేకుండా పోయాయనే సందర్భాలు ఉన్నాయి భక్తులకు చల్లటి నీరు మజ్జిగ సరఫరా చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు త్రివేణి సంగమంలో స్నానాలు ఆచరించిన భక్తులు ఎండ తాపాన్ని తట్టుకోలేక చల్లటి వాటర్ బాటిల్లను కొనుగోలు చేసిన సందర్భాలు కో కొల్లోలుగా ఉన్నాయి.

### అంత్య పుష్కరాలకు ప్రత్యేక ఆకర్షణగా నదిహారతి బాహుబలి సెట్టింగ్....

సరస్వతి అంత్యపుష్కరాలలో ప్రతిరోజు సాయంత్రం కాశీ పండితులచే నిర్వహించిన సరస్వతీ నదిహారతి కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. నదిహారతి కార్యక్రమాన్ని వీక్షించడానికి భక్తులు తండోప తండాలుగా వచ్చారనడంలో ఎలాంటి సందేశం లేకపోలేదు. పుష్కరాల వేదిక వద్ద ఏర్పాటుచేసిన బాహుబలి సెట్టింగ్ భక్తులను విపరీతంగా ఆకట్టుకుంది. సెట్టింగులో ఏర్పాటుచేసిన స్వాగత తోరణాలు ఏనుగు బొమ్మల వద్ద భక్తులు సెల్ఫీలు దిగడానికి ఉత్సాహం కనబరిచారు. 2027లో జరిగే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు సరైన ప్రణాళిక రూపొందించాలని స్థానికులు భక్తులు కోరుతున్నారు.

## 12 వసంతాల ప్రస్థానం

# ప్రగతి పథంలో తెలంగాణ

### అటు అభివృద్ధి... ఇటు సంక్షేమం

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**కరీంనగర్, ప్రభాతవార్త:** ఎన్నో త్యాగాలు, ఆత్మగౌరవ పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు 12 సంవత్సరాల విజయ వంతమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని,జెండా ఆవిష్కరించారు... అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో జిల్లాలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని ఆయన వివరించారు.ప్రజల భాగస్వామ్యంతో గ్రామం నుండి రాష్ట్ర స్థాయి వరకు పరిశుభ్రత, ఆరోగ్యం, విద్య, రైతు సంక్షేమమే లక్ష్యంగా 99 రోజుల కార్యాచరణను విజయవంతంగా అమలు చేశాము.జిల్లాలోని 3,506 ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల పరిష్కార ప్రక్రియ చేపట్టగా, అధికారులు 2,913 ఫైళ్లను పూర్తి చేశారు.మెగా జాబ్ మేళా ద్వారా 78 కంపెనీలు పాల్గొని 292 మంది యువతకు ఉద్యోగాలు కల్పించాయి.జిల్లాలో మహిళలు 7 కోట్ల 39 లక్షల సార్లు ఉచితంగా ప్రయాణించారు, రూ.334 కోట్ల లబ్ధి చేకూరింది. 1.58 లక్షల మంది లబ్ధిదారులకు 9.23 లక్షల సిలిండర్లను అందించారు. దీనికోసం ప్రభుత్వం రూ.29.78 కోట్లు చెల్లించింది. జిల్లాలో 1.41 లక్షల మంది మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ జరుగుతోంది. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే 1,73,627 మంది వినియోగదారులకు ప్రభుత్వం జీరో బిల్లులు జారీ చేసింది.దీంతో రూ.153 కోట్ల ఆర్థిక లబ్ధి చేకూరింది.

### ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

గత యాసంగి సీజన్‌లో 1,93,544 మంది రైతుల ఖాతాల్లో రూ.143.35 కోట్లు జమ అయ్యాయి.చనిపోయిన 267 మంది రైతు కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.13.35 కోట్ల పరిహారం అందించారు. ఈ రబీ సీజన్‌లో 319 కేంద్రాల ద్వారా 2,90,885 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, రూ.554 కోట్లను రైతుల ఖాతాల్లో వేశారు. అలాగే 23,710 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కూడా కొనుగోలు చేశారు. పేదల సొంతింటి కల కోసం జిల్లాలో 10,114 మంది లబ్ధిదారు లను ఎంపిక చేశారు.ఇందులో 7,076 ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉండగా, 2,081 మంది లబ్ధిదారులు ఇప్పటికే గృహప్రవేశం చేసి నివసిస్తున్నారు.



# కాళేశ్వరంలో దొంగలు...!?

### దొంగతనాలకు కేరాఫ్ అడ్రస్‌గా కాళేశ్వరం...

### అంత్యపుష్కరాలలో ఎల్ఈడి డూమ్ లైట్లు లూటీ...!

### మెయిన్ వైరు కత్తిరించి ఎల్ఈడి లైట్స్ దొంగిలించి..

### పథకం ప్రకారమే చోరీకి పాల్పడ్డ వైనం..!?

### అమర్చినవి 1200 దొంగిలించినవి 120...?

### పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కాంట్రాక్టర్....!?

**మహాదేవపూర్, జూన్ 2, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాలు 12 రోజులపాటు అత్యంత వైభవంగా జరిగాయి సరస్వతి అంత్య పుష్కరాల ముగింపు వేల సోమవారం రోజున అర్ధరాత్రి సమయంలో భారీ ఎల్ఈడి లైట్ల దొంగతనం తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే సరస్వతి అంత్య పుష్కరాలలో ఆన్లైన్ టెండర్ ద్వారా ఎల్ఈడి లైట్ల ఏర్పాటు టెండర్ ను కాంట్రాక్టర్ దక్కించుకున్నాడు. కాగా భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని అధికారుల ఆదేశాలతో సదరు కాంట్రాక్టర్ పార్కింగ్, ఘాట్ బస్టాండ్ పరిసర ప్రాంతాలలో సుమారు 1200 పైచిలుకు ఎల్ఈడి డూమ్ లైట్లను అమర్చారు. వాటిలో ఆది ముక్తీశ్వర, ఇప్పల బోర్, కొత్తగూడెం (ఎస్సీ కాలనీ ) పలు పార్కింగ్ స్థలాల వద్ద 120 భారీ ఎల్ఈడి లైట్లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు, మహారాష్ట్ర చత్తీస్ గడ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చిన సరస్వతి అంత్య పుష్కరాల వేల భారీ పోలీసుల భద్రత మధ్య దొంగలు ఇంత పెద్ద సాహసానికి ఒడి కట్టడం స్థానికంగా అధికారుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

### పథకం ప్రకారమే దొంగతనం...!?

పథకం ప్రకారమే భారీ ఎల్ఈడి డూమ్ లైట్లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లుగా స్పష్టమవుతుంది. ఎలక్ట్రిషన్ వ్యవస్థలో ఆరితేరిన వారే భారీ చోరీకి పాల్పడి ఉంటారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎల్ఈడి డూమ్ లైట్ లకు సరఫరా జరిగే మెయిన్ వైర్లను కత్తిరించి ఖరీదైన డూమ్ లైట్లను దొంగలించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. చీకటిని ఆసరాగా చేసుకుని దొంగలు లైట్లను లూటీ చేయడం దొంగల వుహ్యానికి అద్దం పడుతుంది.

### అమర్చినవి 1200 దొంగిలించినవి 120..!

సరస్వతి అంత్య పుష్కరాలలో మొత్తంగా ప్రధాన ఘాట్లు, కూడలిలు పార్కింగ్ స్థలాలు, బస్టాండ్ పరిసర ప్రాంతాలలో 1200 పైచిలుకు ఎల్ఈడి డూమ్ లైట్స్ లను కాంట్రాక్టర్ ఏర్పాటు చేశారు. అందులో 120 లైట్లను దొంగలు పథకం ప్రకారమే దొంగిలించినట్లుగా సమాచారం, రద్దీ లేని, చీకటిగా ఉన్న ప్రదేశాలలో దొంగలు నిఘా ఉంచి చోరీకి పాల్పడ్డట్టు కాంట్రాక్టర్ వాపోయారు లక్షలాది రూపాయల విలువైన లైట్లు చోరీకి గురికావడంతో నష్టపోయిన సదరు కాంట్రాక్టర్ పోలీసులని ఆశ్రయించి దొంగతనంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టుగా సమాచారం, దొంగతనాలకు కేరాఫ్ అడ్రస్‌గా కాళేశ్వరం మారిపోయిందని స్థానికులు భక్తులు చర్చించుకుంటున్నారు. గతంలో కాళేశ్వరంలో కిరాణం, మొబైల్ షాప్, ఆటో, బైకులు దొంగతనాలకు గురైన సందర్భాలు చాలానే ఉన్నాయి నెలలు గడుస్తున్న దొంగతనాలకు పాల్పడ్డా దొంగలను కనిపెట్టకపోవడం పోలీసులకు తలనొప్పిగా మారిందని చెప్పవచ్చు. కాళేశ్వరం లో జరుగుతున్న వరుస దొంగత నాలపై పోలీసులు ఎలా స్పందిస్తారు వేచి చూడాలి మరి...!



# అభివృద్ధిలో ఆదర్శ గ్రామంగా కన్నాయిపల్లి

### - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**రఘునాథపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:**

రాష్ట్రంలోనే స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా రాజకీయాలకు అతీతంగా తీర్చిదిద్దుకుందామని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. రఘునాథపల్లి మండలంలోని కన్నాయిపల్లి గ్రామంలో సామూహిక ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం కార్యక్రమంలోభాగంగా నూతనంగా నిర్మించిన 7ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే కడియంశ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే 7లక్షల 50వేల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఎంపీ నిధుల నుండి మంజూరైన 3లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్.ఓవాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కన్నాయిపల్లి చిన్న గ్రామం అయినప్పటికీ ఆదర్శ గ్రామంగా



ప్రకటించి గ్రామంలో ఇల్లులేని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒక్క కన్నాయిపల్లి గ్రామంలోనే 40ఇందిరమ్మ ఇండ్లకు ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 2కోట్ల రూపాయలు వచ్చాయని, అలాగే గ్రామంలో రైతుభరోసా, రుణమాఫీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం వంటి పథకాలు పూర్తిస్థాయిలో అమలు అయ్యాయని వెల్లడించారు. జులై నాటికి మంజూరైన 40ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. రెండో విడతలో మరో 10ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని చెప్పారు. అలాగే కన్నాయిపల్లి గ్రామంలో 17లక్షల 50వేల ఈజీఎస్ నిధులు, 10లక్షలు ఎస్సీపి, ఎస్డీఎఫ్ 5లక్షలు మొత్తం



35లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం చేసకున్నామని, ఎంపీనిధులు 3లక్షల రూపాయలతో గ్రామంలో ఆర్.ఓ వాటర్ ప్లాంట్ నిర్మాణం చేసుకున్నామని తెలిపారు. త్వరలోనే గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి 20లక్షలు, ఎస్సి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మహిళా భవనం పూర్తి చేయడానికి ఇంకా అవసరమైన నిధులుసైతం మంజూరు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, స్థానిక సర్పంచ్ లోనే అంజమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు, మండలప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతికే ఇందిరమ్మ ఇండ్లు

### - సర్పంచ్ అల్వాల నర్సింగరావు

**బచ్చన్నపేట, జూన్ 2 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని బచ్చన్నపేట గ్రామసర్పంచ్ అల్వాల్ నర్సింగారావు అన్నారు. బచ్చన్నపేట మండలకేంద్రంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహాత్మాచారి ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ అల్వాల్ నర్సింగారావు హాజరై లబ్ధిదారులు అంకుల శకుంతల-ఎల్లయ్య, గుండా నాగమణి-చంద్రయ్య, రేణుక-జంపయ్య కుటుంబాలతో కలిసి నూతన గృహాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఎందరో నిరుపేద కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.




కార్యక్రమంలో హౌసింగ్ డీఈ బజరంగ్‌లాల్, ఏఈ ఈశ్వర్, బాలకిషన్‌గౌడ్, దాత్రపు నరేష్, చెరుకూరి శ్రీనివాస్, దేవరకొండ రమేష్, బొమ్మెర్ల వేణు వందన, వడ్డేపల్లి వెంకట్ రెడ్డి, అవధూత శ్రీనివాస్, గంధమల్ల జంపయ్య, చెరుకు శ్రీనివాస్, లక్కిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ప్రశాంత్, పురాణం శ్రీనివాస్, బొట్టు గణేష్, కొక్కలకొండ బాబు, సద్ది నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కాలువ నిర్మాణానికి భూమిపూజ



**నర్మెట, జూన్ 2 ప్రభాతవార్త :**

నర్మెట మండలకేంద్రంలోని నాలుగోవార్డులో మురుగుకాలువల నిర్మాణపనులకు మంగళవారం సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో భూమిపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొలిపాక స్వామి, వార్డు సభ్యులు తప్పుడు శ్రావణి, పాతూర్ ప్రశాంత్‌రెడ్డి, గోరంతల స్వాతి, రాజు, పులిరేణుక, యాదగిరి, మహిపాల్‌రెడ్డి, గుర్రాల పద్మ, బండి నాగరాజు, నిమ్మకంటి బాపిరాజు, కొలిపాక యాదగిరి, పొన్నం బాలకృష్ణ, కూకట్ల మమత, లక్ష్మీ, మేడుదల రత్నమాల పాల్గొన్నారు.

## మహిళలకు పెద్దపీట

**కొడకండ్ల, జూన్ 2 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు పెద్దపీటవేసి వారిని మహారాణులను చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రభుత్వం పని చేస్తోందని కొడకండ్ల ఏఎంసీ చైర్మన్ నల్లా అండాలు అన్నారు. కొడకండ్ల మండలకేంద్రంతో పాటు రామవరం, ఏడునూతుల గ్రామాల్లో స్థానికసర్పంచ్ ఆధ్వర్యంలో మహిళాశక్తి రైతుసేవకేంద్రాలను ఆమె ప్రారంభించారు. రైతులకు ప్రభుత్వంద్వారా ఎరువులు, విత్తనాలు, తదితర వ్యవసాయ సంబంధిత ఫెస్టిసైడ్స్ లభిస్తాయని ఆమె తెలిపారు. మహిళాసంఘాల ద్వారా రైతులకు సహకారం అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్, ఏడునూతుల సర్పంచ్ ఉమారాణి, రామవరం సర్పంచ్ క్రాంతికుమార్, ఎంపిడివో శంకర్‌నాయక్, ఏపీఎం నర్సయ్యగౌడ్, ఏవోవిజయ్ కుమార్‌రెడ్డి, కొడకండ్ల చైతన్య మహిళా సమైక్య సంఘం అధ్యక్షురాలు నర్మెట శశిరేఖ, ప్రధాన కార్యదర్శి లలిత, కోశాధికారి పిండిపోలు అరవింద, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం

**బచ్చన్నపేట, జూన్ 2 ప్రభాతవార్త:**



తెలంగాణరాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోచన్నపేట గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని నర్పంచులఘోరం మండలఅధ్యక్షుడు ఎండి.ఫిరోజ్ ఘనంగా ప్రారంభించారు. వార్డు సభ్యులు, లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సహకారంతో పోచన్నపేట గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించామని తెలిపారు. గ్రామంలోని ప్రతి అర్హులైన కుటుంబానికి దశలవారీగా ఇండ్లు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉమేష్‌చంద్ర, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామీని మదన్మోహన్, బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు కంసాని మహేందర్‌రెడ్డి, జూకంటి కిష్టయ్య, చింతపండు బాలకృష్ణ, మామిడి ఐలయ్య, నవీన్, జూలనర్సింలు, ఆరే సతీష్, గడ్డం అచ్చయ్య, మేకల పద్మ, సంగమల్ల సునీత పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు జావిద్‌కు ఘనసన్మానం

**బచ్చన్నపేట, జూన్ 2 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రసాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారుడు ఎండి.జావిద్‌ను మండల బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, కొండి వెంకటరెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, సిద్ధిరాంరెడ్డి, ఉపసర్పంచ్ బైరి రజిత వెంకటేష్, బొమ్మెన ఆంజనేయులు, అల్వాల ఎల్లయ్య, ఎండి షబ్బీర్, శివరాత్రి రాజు, మచ్చ సతీష్, గంధమల్ల మహేష్, కర్ణాకర్, దిలీప్, ఎండి అజీమ్, చింతల వెంకటయ్య, వార్డుసభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## అదుపుతప్పి కారు బోల్తా - ఒకరు మృతి

**వెంకటాపూర్ రామప్ప ప్రభాతవార్త**

;; వేగం వల్ల కారు అదుపుతప్పడంతో చెట్టుకు ఢీకొని బోల్తా పడి ఒక మృతి చెందిన సంఘటన పాలంపేట శివారులోని నల్ల కాల్వ వద్ద జరిగింది. వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు తెలిపిన వివరాల ప్రకారం ...పాకాల కొత్తగూడెం మండలానికి చెందిన కార్లాయి గ్రామస్తుడైన పుణ్యం వీరస్వామి తన ఇద్దరు స్నేహితులైనటువంటి బానోతు సుధీర్ సింగ్, ఈసాల రవికుమార్ లతో కలిసి కాళేశ్వరంలో జరుగుతున్నటువంటి సరస్వతి అంత్య పుష్కరాలకు వెళుతున్న క్రమంలో వారు ప్రయాణిస్తున్నటువంటి కారు నల్లగుంట క్రాస్ రోడ్ వద్దకు రాగానే అతివేగం వల్ల అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్నటువంటి చెట్టుకు ఢీకొని బోల్తాపడటం వల్ల అందులో ప్రయాణిస్తున్నటువంటి ముగ్గురు వ్యక్తులైనటువంటి పూణ్యం వీరస్వామి, బానోతు సుధీర్ సింగ్, ఈశాల రవికుమార్ లకు బలమైన గాయాలు తాగడం వల్ల 108 అంబులెన్స్ వాహనంలో ములుగు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ పూనం వీరస్వామి మరణించినట్లు ఎస్సై తెలిపారు. వీరస్వామి తమ్ముడైనటువంటి పూణేం అశోక్ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుడికి భార్య మరియు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## పిడుగు పాటుకు 35 మేకలు మృతి

### స్పృహ కోల్పోయిన కాపారులు



**వెంకటాపురం ప్రభాతవా**

ముులుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లోని అలుబాక అటవీ ప్రాంతం లో మంగళ వారం సాయం త్రం నాలుగు గంటల సమ యంలో ఉరు ములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో పిడుగు పడటం తో 35 మేకలు మృత్యువాత పడ్డాయి. రైతులు మేకలు మేతకు మేపెందుకు తీసుకెళ్లిన సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడటం తో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది.మేకలు కాపారులు ఇరువురు తీవ్రంగా గాయపడి స్పృహ కోల్పోయారు. మేకల కాపారులను ఇరువురి వెంటనే ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. వెంటనే ఆసుపత్రి కి చేరిన గొర్రెల కాపారులు ఇరువురి ఆరోగ్య పరిస్థితి కొంచెం మెరుగు పడిందని సమాచారం అందజేశారు.ఈ సంఘటన తో ఇద్దరి రైతులకు సుమారు రెండున్నర లక్షల ఆర్థిక నష్టం వాటిల్లిందని, భారీ వర్షం పడటం తో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. ఇ లాంటి ఊహించని ప్రకృతి వైపరీత్యాల వల్ల మేకలు మృతి చెంది తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్న కాపరులు,రైతులకు నష్టం పరిహారం ప్రభుత్వం తమకు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.



## వడదెబ్బకు ఐస్‌క్రీం విక్రేత బలి

**గోవిందరావుపేట ప్రభాత వార్త**



జీవనోపాధి కోసం ఎండలో ఐస్‌క్రీం అమ్ముతూ జీవనం సాగిస్తున్న ఓ వ్యక్తి వడదెబ్బకు గురై మృతి చెందిన ఘటన పసర గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.మృతుడు తిత్తుల నరసయ్య, వయసు (36 )సం" పసర గ్రామానికి చెందిన నరసయ్య కుటుంబ పోషణ కోసం గత కొన్నేళ్లుగా బండిపై ఐస్‌క్రీం విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో, నరసయ్య కూడా ఎండను లెక్కచేయకుండా ఐస్‌క్రీం అమ్మకానికి వెళ్లాడు. ఈ క్రమంలో తీవ్రమైన వడదెబ్బకు గురై అస్వస్థతకు లోనయ్యాడు. పరిస్థితి విషమించడంతో రెండు రోజుల వరంగల్ ఎంజిఎం చికిత్స పొందుతూ క మృతి చెందాడు.నరసయ్య అకాల మరణంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. జీవనాధారం కోల్పోయిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కాటారం వార్త

## పలిమెలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పలిమెల, జూన్ 2, ప్రభాత వార్త :**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పలిమెల మండల వ్యాప్తంగా మంగళవారం వేడుకలు నిర్వహించారు. పలిమెల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వర్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలుస్తోందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అలాగే పలిమెల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సాయి పవన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లోనూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో రెవెన్యూ శాఖ అధికారులు, మండల పరిషత్ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామ పరిపాలన అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ గీతాలాపన నిర్వహించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## పంచాయతీ కార్మికులకు సేఫ్టీ కిట్ల పంపిణీ

**పలిమెల, జూన్ 2, ప్రభాత వార్త :**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలిమెల గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు సర్పంచి జవ్వాజి పుష్పలత తిరుపతి సేఫ్టీ కిట్లను పంపిణీ చేశారు. గ్రామ పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రతలో గ్రామపంచాయతీ కార్మికుల పాత్ర ఎంతో గొప్పదని, విధుల నిర్వహణలో వారి భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ సేఫ్టీ కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు కూడా ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సేఫ్టీ కిట్లను పంపిణీ చేశారు.

## పారిశుద్ధ్య కార్మికుని కుటుంబానికి పరామర్శ

**ఆర్థిక సాయం అందజేసిన పంచాయతీ పాలకవర్గం**

**మల్హర్ రావు, జూన్ 2, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో సోమవారం వడదెబ్బతో మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు ఇందారపు చిన్న రాజయ్య కుటుంబాన్ని మంగళవారం గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ కార్యదర్శి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ తరఫున పదివేల రూపాయలు మరియు సర్పంచ్ బండి స్వామి వ్యక్తిగతంగా ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి క్వింటాలు బియ్యము మరియు నిత్యవసర సరుకులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, వార్డు సభ్యులు ఇందారపు చంద్రయ్య, ఇందారపు సారయ్య, తీర్రి అశోకు, కామ బాపు, పమిడి నిరంజన్ రావు, చల్ల మహేందర్, పైడాకుల సమ్మయ్య, మేనం రాకేష్, కొత్తగొల్ల రాజయ్య కారోబార్ అజ్మత్ హాలీ, రామిడి శ్రీనివాస్, గాండ్ల రమేష్ తమ్మిశెట్టి లింగమయ్య మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మానేరు నుండి జోరుగా ఇసుక అక్రమ రవాణా

**నామమాత్రంగా అధికారుల చర్యలు**

**మల్హర్ రావు, జూన్ 2, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన తాడిచర్ల మానేరు నుండి రాత్రి పగలు అనే తేడా లేకుండా అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు ఎవరు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో ఎలాంటి ఆటంకం లేకుండా అక్రమ ఇసుక రవాణా దందా జోరుగా సాగుతుంది. సమీప గ్రామాలలో గృహ నిర్మాణ అవసరాలతో పాటుగా అటవీ మార్గం ద్వారా జిల్లా కేంద్రమైన భూపాలపల్లి మరియు ఇతర ప్రాంతాలకు భారీగా ఇసుక తరలిస్తున్నట్లు తెలుస్తుంది. ఇటీవల అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను కొయ్యూరు పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసిన పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాకపోవడం గమనార్హం.. ఇసుక అక్రమ దారులు తమ వాహనాలలో డోజర్ల సహాయంతో ఇసుకను నింపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణా ను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**టేకుమట్ల జూన్ 2 ప్రభాతవార్త**



టేకుమట్ట మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టేకుమట్ల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ స్వరూప రాణి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై అమూల్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీ ఓ సురేష్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, కొబ్బరికాయలు కొట్టి జెండా ఆవిష్కరించినారు. అనంతరం టేకుమట్ల ఎస్సై అమూల్య చిన్న పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు 1200 మంది విద్యార్థులు బలిదానమైన సంఘటన గుర్తు చేశారు. ఆనాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చి పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టి. ఆనాడు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి అమ్మ సోనియా గాంధీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు తల్లి సోనియా గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి బండి రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, టౌన్ అధ్యక్షులు పెరుమాండ్ల క్రాంతి, మాజీ ఎంపీటీసీ పోలు దాసరి రాజేశం, దాసరి కుమారస్వామి, తిప్పనవేని బాలయ్య, అంబాల రమేష్, మండల యూత్ అధ్యక్షులు కొలుగూరి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీపీ లో అవతరణ దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగడ ప్రకాష్**

**గణపురం, జూన్ 02, ప్రభాతవార్త,**



గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగడ ప్రకాష్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం లో భాగంగా కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో తెలంగాణ తల్లి విగ్రహం కు పూలమాల వేసి తెలంగాణ గీతం ఆలపించిన తర్వాత జాతీయ జెండా పతాకాన్ని ఆవిష్కరించి, రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమర వీరుల త్యాగాలను గుర్తు చేసుకన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని మోనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు, డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అసోసియేషన్ నాయకులు, వివిధ ట్రేడ్ యూనియన్ సంఘాల నాయకులు, మహిళా ఉద్యోగులు అర్టిజన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ

**సర్పంచ్ తౌటం లక్ష్మి**

**పంచాయతీ సిబ్బందికి శానిటేషన్ వస్తువుల పంపిణీ.**

**చిట్యాల, జూన్ 2 ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఎంతోమంది ప్రాణాలను త్యాగం చేశారని, అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని చిట్యాల సర్పంచ్ తౌటం లక్ష్మి స్పష్టం చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహించారు. తొలుత సర్పంచ్ తౌటం లక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి, అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి వాల్యా నాయక్ హాజరయ్యారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి, శానిటేషన్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయశ్రీ, తహసిల్దార్ వసంతరావు, ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**టేకుమట్ల జూన్ 2 ప్రభాతవార్త**



టేకుమట్ల మండలంలో ని అంకుషాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచి తోట సునీత సాగర్ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తోట సునీత సాగర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతోమంది విద్యార్థులు అమరులయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామంలో ఈమధ్య వెలుపడిన. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఎం పి హెచ్ డబ్ల్యు ఫలితాలలో గ్రామానికి చెందిన. సాధ నవ్య పదవ తరగతిలో మండల టాపరుగా వచ్చారు. కంచం వైష్ణవి ఇంటర్మీడియట్లో జిల్లా టాపర్గా, ఎం పి హెచ్ డబ్ల్యు లో మండల టాపర్ గా చిలుక అక్షర రావడం జరిగింది. వారిని గ్రామ సర్పంచ్ శాలువులతో సత్కరించి, నగదు ప్రోత్సాహ బహుమతి అందించడం జరిగినది. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ. మారుమూల గ్రామమైన అంశాపూర్ గ్రామంలో మండల్, జిల్లా టాపర్ గా రావడం ఎంతో ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పండుగ మోనిక, పంచాయతీ పాలకవర్గం ఐలయ్య, ఎనగంటి రాజేందర్, పాండాల కల్పన, కుమారస్వామి, సాదా కవిత, మహేందర్, గుర్రపు ఎల్ల స్వామి, నాన్న వేణి కుమార్ స్వామి, గుర్రపు వనిత, సమ్మయ్య, భూమిరెడ్డి, తిప్పిరెడ్డి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో యువతకు తగిన ప్రాధాన్యత

చెన్నారావుపేట, జూన్ 2, ప్రభాతవార్త



జాతీయ కాంగ్రెస్ పార్టీలో యువతకు ఎల్లప్పుడూ తగిన ప్రాధాన్యత లభిస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దెన రమేష్ అన్నారు. చెన్నారావుపేట కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయ కుడు సింగిరెడ్డి అనిల్ కుమార్ మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిం చారు. పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరడం జరిగిందన్నారు. పనితీరు బట్టి, పదవులు లభిస్తాయని యువకులంతా ఐక్యంగా ఉండి పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంది క్రిష్ణ చైతన్య రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల ఎంతో అవసరం



చెన్నారావుపేట, జూన్ 2, ప్రభాతవార్త

విద్యార్థులకు ఉపాధ్యాయుల సహకారంతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎల్లప్పుడు ఉండాలని మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టె జ్యోతి అన్నారు. పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిం చారు. అందులో ప్రతిభ చాటిన కొంత మంది విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను మంగళవారం వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానిం చారు. పిన్సిపాల్ మాట్లాడుతూ ఇలానే విద్యార్థులు భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలన్నారు. తల్లిదండ్రులు, ఎల్లప్పుడు విద్యార్థులకు అండగా ఉండాలన్నారు. తమవంతు బాధ్యతగా ఉపాధ్యాయులు వారిని ఉత్తములుగా తీర్చిదిద్దుతారన్నారు. మాడల్ కళాశాలలో చేరి విద్యార్థులు ప్రభుత్వ అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, రవికుమార్, రవి, హరిబాబు, మీనాకుమారి, నల్లతీగల యాకయ్య, మూడు మౌలాల్, సాయిబాబు, జగదీష్, సురేష్, శంకర్‌నాయక్, రమేష్, సిబ్బంది స్రవంతి, రోజ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ద్వారానే తెలంగాణ కళ సాకారమైంది

చెన్నారావుపేట, జూన్ 2, ప్రభాతవార్త

జాతీయ కాంగ్రెస్ పార్టీ ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కళ సాకారమైందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దెన రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల పార్టీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎంతో మంది అమరవీరుల ప్రాణాలు త్యాగం చేశారన్నారు. విద్యార్థులు, ఉద్యమకారుల పోరాట స్పూర్తి మరిచిపోలేమన్నారు. వారి ఆకాంక్షను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ, యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ ద్వారానే తెలంగాణ ఏర్పడిందన్నారు.

## అమరవీరుల త్యాగాలను మరువలేము



దుగ్గొండి, మే 2, ప్రభాతవార్త

అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణ త్యాగాల, ఉద్యమకారుల పోరాట స్పూర్తి ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిందని, ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. రైతుల సంక్షేమం మహిళా సాధికారత యువతకు ఉపాధి అవకాశాలు విద్య, వైద్యం మౌళిక సదుపాయాలు అభివృద్ధికి ప్రజాప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దంజ్యానాయక్, ముత్యాల కుమారస్వామి, కిరణ్‌కుమార్, నర్సింగరావు, బూర హేమ్‌చంద్‌గౌడ్, జంగిలి రవి, నాగేశ్వర్‌రావు, సాంబయ్య, కొలగాని రవి, రమేష్, కామ శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఏపీఎం

చెన్నారావుపేట, జూన్ 2, ప్రభాతవార్త



చెన్నారావుపేట ఏపీఎం తిలక్‌కుమార్ జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్నారు. రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొండ సురేఖ, జిల్లా కలెక్టర్ సత్యశారద చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఆశా జ్యోతి మండల సమాఖ్యలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలు కావడం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయి. సమాఖ్య, ఏపీఎం పనితీరును గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్నారు. కాగా జిల్లా స్థాయిలో ప్రశంస పత్రం అందుకున్న ఏపీఎంను సమాఖ్య, సిబ్బంది, రైతులు అభినందించారు.

## మహిళాశక్తి రైతుసేవా కేంద్రాలు ప్రారంభం



నర్మెట, జూన్ 2 ప్రభాతవార్త :

నర్మెట మండలకేంద్రంతో పాటు వెల్దండ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మహిళా శక్తి రైతుసేవా కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏవో బుర్ర మమత, ఏపిఎం బొడ్డు ప్రమీల మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాలలో రాణించి అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్, కాంతి ఆంజనేయులు, కొమురవెల్లి దేవస్థానం కమిటీ చైర్మన్ గంగంనరసింహారెడ్డి, ఏఈవోలు భూక్య అనిత, సుంకర జగదీషు, నాయకులు రాజబోయిన లక్ష్మీనారాయణ, ప్రజ్ఞాపురం శ్రీధర్, కళ్యాణ మురళి, కళ్యాణం శ్వేతా, జీడికంటి రజిత, దేవులపల్లి భాగ్యలక్ష్మీ, చివర రజిత. బైరోజు వరలక్ష్మీ, బెడదన్ సుధాకర్, బండి అశోక్, భూక్య జయరాం, చెవుల పరశురాములు, గొల్లపల్లి బాలచందర్, గన్నారపు రంజిత్, సీసీలు కనకరాజు, భూక్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు ఆర్థికసాయం అందించిన విద్యానాథ్



బచ్చన్నపేట, జూన్ 2 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో తనకుమారుడిని కోల్పోయి తీవ్రవిషాదంలో ఉన్న బసిరెడ్డిపల్లి గ్రామసర్పంచ్ సిద్ధి నరసమ్మ-మల్లయ్య దంపతులను కాంగ్రెస్‌పార్టీ మండల నాయకుడు, సామాజికవేత్త జంగిటి విద్యనాథ్ పరామర్శించారు. బచ్చన్నపేట మండల నాయకులతోకలిసి వారినివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను మనోధైర్యం కల్పించారు. బాధిత కుటుంబానికి తనవంతు సహాయంగా రూ.5వేలు ఆర్థికసహాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎండి.మసూద్, జిల్లా కార్యదర్శి దాత్రపు నరేష్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గుర్రపు బాలరాజు, సిద్ధినర్సి రెడ్డి, కోక్కలకొండ బాబు, బొట్టు గణపతి పాల్గొన్నారు.

## డీసీసీ జిల్లా కార్యదర్శిని సన్మానించిన సర్పంచ్



బచ్చన్నపేట, జూన్ 2 ప్రభాతవార్త :

డీసీసీ జిల్లా కార్యదర్శిగా నియమితులైన దాత్రపు నరేష్‌ను ట గ్రామసర్పంచ్ అల్వాల నర్సింగారావు కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచ్ అల్వాల మాట్లాడుతూ ఎలాంటి వ్యక్తిగత ఆశలు లేకుండా పార్టీకోసం కష్టపడి పనిచేసిన ప్రతీకార్యకర్తకు కాంగ్రెస్‌పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని, దాత్రపు నరేష్ నియామకం అందుకు నిదర్శనమన్నారు. ఆయనకు ఈ బాధ్యతలు రావడం ఆనందంగా ఉందని, జిల్లా నాయకత్వంతో కలిసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. డీసీసీ జిల్లా కార్యదర్శి దాత్రపు నరేష్ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కార్యకర్తలందరినీ కలుపుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, మాజీ ఎంపీటీసీ ఎండి.మసూద్, బాలకిషన్ గౌడ్, చెరుకూరి శ్రీనివాస్, వడ్డేపల్లి వెంకటరెడ్డి, ప్రశాంత్, దేవరకొండ రమేష్, బొట్టు గణపతి తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ ఏర్పాటు

దుగ్గొండి, జూన్ 2, ప్రభాతవార్త



అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని నర్సంపేట మాజీ మర్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిళి, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది అమరవీరుల త్యాగాల పోరాటాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్, నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, ఊరటి మైపాల్‌రెడ్డి, రాజన్న, ఊరి రవి, రాజు, రాంబాబు, గుండెకారి రవికుమార్, తిరుపతి, రంగారావు, వెంకటేశ్వర్లు, కృష్ణ, విద్యాసాగర్, నాగేశ్వర్‌రావు, రమేష్, జనార్ధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, పురుషోత్తం, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని గిర్నిబావిలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ పిడుగు వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాఘవరెడ్డి, వార్డు సభ్యులు చెల్పూరి సుజాత, ప్రసాద్, భలబద్ర బాలాజీ, కట్టయ్య, పెండ్లి అనిల్, రాజు, పంచాయతీ కార్యదర్శి వేణుప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ కొలుగూరి సుజాత జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంశీ, వేణు, స్వామి, విజయ, రాజయ్య, సులోచన తదితరులు పాల్గొన్నారు. నాచినపల్లి గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి, నగరబోయిన కట్టయ్య, జనార్ధన్‌రెడ్డి, లక్ష్మినారాయణ, అశోక్, వేణు తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ సహకార సంఘంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ముందుగా సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు, ఉపసర్పంచ్ కట్టయ్య, డైరెక్టర్లు రామ్‌చందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనాథ చిన్నారుల భవిష్యత్తుకు భరోసా

## ములుగులో నూతన బాలసదనం భవనాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,జూన్ 2:** అనాథ, నిరాశ్రయ చిన్నారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.మంగళవారం ములుగు జిల్లా గట్టమ్మ దేవాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన బాలసదనం భవనాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనాథలు, నిరాశ్రయులు, సంరక్షణ అవసరమైన చిన్నారులకు సురక్షిత వసతి, నాణ్యమైన విద్య, ఆరోగ్య సేవలు, మెరుగైన భవిష్యత్తు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడు తోందన్నారు. చిన్నారుల సంక్షేమం, భద్రత, సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు దూరమైన పిల్లలకు ప్రభుత్వ సంక్షేమ సంస్థలే కుటుంబ సభ్యులుగా నిలవాలని, ప్రేమ, ఆప్యాయతలతో వారిని ఆదరిస్తూ ఉన్నత భవిష్యత్తు వైపు నడిపించాలని సూచించారు. బాలసదనాలు, కౌన్సెలింగ్ కేంద్రాలకు వచ్చే మహిళలు, బాలికలతో అధికారులు, సిబ్బంది స్నేహపూర్వకంగా వ్యవహరించాలని మంత్రి ఆదేశించారు. తమ బాధలను స్వేచ్ఛగా పంచుకునే వాతావరణాన్ని కల్పించి, బాధితుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా కృషి చేయాలన్నారు. వారిని స్వయం సమర్థులుగా తీర్చిదిద్దడం ప్రతి సిబ్బంది బాధ్యత అని స్పష్టం చేశారు.బాలసదనం కేవలం వసతి గృహం మాత్రమే కాకుండా చిన్నారుల ఆశయాలు, కలలు సాకారం అయ్యే ఆత్మవిశ్వాస కేంద్రంగా మారాలని ఆకాంక్షించారు. కుటుంబ వాతావరణంలో ప్రేమ, ఆప్యాయత, విద్యా అవకాశాలు కల్పించడం ద్వారా వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ప్రతి చిన్నారికి నాణ్యమైన సంరక్షణ, విద్య, ఆరోగ్య సేవలు అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, వారి భవిష్యత్తు బంగారు బాటలో సాగేందుకు అవసరమైన వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.బాల్య వివాహాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని మంత్రి స్పష్టం చేశారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాల్య వివాహాల దుష్పరిణామాలు, చట్టపరమైన శిక్షలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి బాలిక విద్యను పూర్తి చేసుకుని స్వయం సమర్థురాలిగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఆసియా షాహిన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికకు పకడ్బందీ ఏర్పాట్లు

## జూన్ 4, 6, 8, 10 తేదీల్లో గ్రామ, వార్డు సభలు నిర్వహించాలి :రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,జూన్ 2:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జూన్ 4, 6, 8, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు, వార్డు సభలను సమన్వయం తో పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా జూన్ 3 నుంచి 12 వరకు నిర్వహించనున్న గ్రామ సభల కార్యాచరణ ప్రణాళిక, వ్యవసాయం, నీటిపారుదల, ఇంధనం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ పరిపాలన, ప్రణాళిక, విపత్తు నిర్వహణ తదితర అంశాలపై సమీక్ష చేపట్టారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ పర్యావరణ వారోత్సవాలతో పాటు గ్రామ, వార్డు సభల ద్వారా ప్రజల్లో పచ్చదనంపై అవగాహన పెంపొందించాలని సూచించారు. చెట్ల పెంపకం, వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన పంటల సాగు విధానాలు, సురక్షిత మంచినీటి సరఫరా, పంటల మార్పిడి వంటి అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జూన్ నెలలో ప్రారంభమయ్యే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు అధిక ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షాకాల సన్నద్ధత, మొక్కల నాటకం, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖతో పాటు ఇతర విభాగాల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గ్రామ, వార్డు సభల నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మండలాల వారీగా సాగు చేయాల్సిన పంటలపై ప్రణాళిక రూపొందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జీ, జిల్లా సమాచార అధికారి అప్పలనాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా వైద్యాధికారి సంజీవరావు, డీఆర్‌డీఓ చంద్రశేఖర్, జిల్లా అగ్నిమాపక అధికారి నాగరాజు, విద్యుత్ శాఖ డీఈ నాగేశ్వరరావు, డీఎంహెచ్‌వో గోపాల్‌రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# "ముత్యం" లాంటి మనసు

**ప్రజల పోలీస్‌గా మరోసారి నిలిచిన ముత్యం రమేష్**

**బాలుడికి జీవన భరోసా.**

**కిడ్నీ వ్యాధిగ్రస్తుడి చికిత్సకు చేయూతనిచ్చిన సీఐ ముత్యం రమేష్.**



**వెంకటాపురం ప్రభాతవార్త జూన్ 2:** బాధలో ఉన్నవారిని చూసి స్పందించే హృదయాలే నేటి సమాజానికి నిజమైన బలం. అలాంటి మానవీయతను మరోసారి చాటారు వెంకటాపురం సీఐ ముత్యం రమేష్. పేరుకు తగ్గట్టుగానే ముత్యంలాంటి మనసుతో ఆపదలో ఉన్న ఓ బాలుడికి అండగా నిలిచి తన సేవాభావాన్ని చాటుకున్నారు.వెంకటాపురం మండలంలోని ముకునూరిపాలెం గ్రామానికి చెందిన పూసూరి జిత్తు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న విషయం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ ద్వారా సీఐ ముత్యం రమేష్, ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు, సాయికృష్ణల దృష్టికి వచ్చింది.బాలుడి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న వారు వెంటనే స్పందించి చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సాయం బాధిత కుటుంబానికి కేవలం ఆర్థిక తోడ్పాటు మాత్రమే కాకుండా, కష్టకాలంలో తాము ఒంటరిగా లేమనే ధైర్యాన్ని కూడా ఆ కుటుంబానికి ముత్యం రమేష్ ఇచ్చారు.ప్రజల భద్రతతో పాటు వారి కష్టాల్లోనూ తోడుగా నిలవడం పోలీసుల సామాజిక బాధ్యతలో భాగమని నిరూపిస్తూ సీఐ ముత్యం రమేష్ చూపిన మానవత్వాన్ని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. ఖాకీ దుస్తుల వెనుక దాగి ఉన్న సున్నితమైన మనసుకు ఈ ఘటన మరో నిదర్శనంగా నిలిచింది.




# త్యాగాల స్ఫూర్తితో అభివృద్ధి పథంలో రాష్ట్రం

## మంత్రి సీతక్క



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, జూన్2:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ములుగు జిల్లా కలెక్టరేట్‌లో అంగరంగ వైభవంగా నిర్వ హించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందన్నారు. రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.పారదర్శకత, జవాబుదారీ తనంతో కూడిన పాలన అందిస్తూ ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐక్యతతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని పిలుపునిచ్చారు.అనంతరం తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఇన్‌చార్జి ఆర్డీవో ప్రతాప్, ప్రజాప్రతినిధులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, జూన్ 2:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జూన్ 1 నుంచి 12 వరకు వివిధ పర్యావరణ హిత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్క రించుకుని ములుగు అటవీ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో జెండా వందనం నిర్వహించారు. అనంతరం ములుగు పరిధిలోని జాకారం అటవీ జన్యు పరిశోధన కేంద్రంలో పాఠశాల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.మొక్కల పెంపకం, వాటి సంరక్షణ, పర్యావరణ సమతుల్యతలో చెట్ల పాత్ర, వృక్ష సంపద వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు బాధ్యతల నిర్వాహక అధికారి ఎం. శైలజ, భూపాలపల్లి తోటల నిర్వహణ అధికారి బి. కరుణాకర్ రావు, ఉప తోటల నిర్వహణ అధికారులు ఫర్హాన తారా, డి. రాకేష్ తదితరులు పాల్గొన్నారు. అటవీ అభివృద్ధి సంస్థ సిబ్బంది సమక్షంలో కార్యక్రమాలు నిర్వహించారు.

# మంగపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు

**మంగపేట జూన్2, ప్రభాతవార్త.**
మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న గారి సూచనల మేరకు, జెండా ఆవిష్కరణ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి మంగపేట మండలం కేంద్రంలోని వైయస్ఆర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గ్రామ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో అవతరణ దినోత్సవ కార్యక్రమాలు ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో అమరుల ప్రాణత్యాగాన్ని చూడలేక మరే ఒక్కరూ కూడా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అమరుల వద్ద అని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి నేటికీ 12 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా తెలంగాణ తల్లి సోనియా గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన తెలుపుతున్నాం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తర్వాత ప్రజా సెంటిమెంటుతో అధికారంలోకి వచ్చిన బీ ఆర్ఎస్ పార్టీ నీళ్ళు, నిధులు, నియామకాలు అనే స్లోగన్ తో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి కల్వకుంట్ల కుటుంబ పాలనతో రాష్ట్ర ఏర్పాటు ముందు కల్వకుంట్ల ఆస్తులు ఎంత ఈరోజు వారి ఆస్తులు ఎంత నీళ్ల



పేరుతో కాలేశ్వరం ప్రాజెక్టు వేలకోట్ల కుంభకోణం, నియామకాల పేరుతో ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి పేపర్ లీకేజీలు చేసిన సంఘటనలు విద్యార్థుల జీవితాలతో చెలగ్నాట ఆడటం ఆడింది బీఆర్ఎస్ పార్టీ,ఇక నిధుల విషయానికొస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినప్పుడు మిగులు బడ్జెట్ తో అప్పుచెప్పారు కానీ 10 ఏళ్ల పాలించి కడుపులో ఉన్న బిడ్డ మీద కూడా అప్పు కట్ట పెట్టిన బాధ్యత టిఆర్ఎస్ పార్టీది, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది తెచ్చింది వాస్తవంగా కాంగ్రెస్ పార్టీ అని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ సర్కార్ ఏర్పాటు అయిన దగ్గర నుండి రాష్ట్రం అప్పుల్లో ఉన్నా కూడా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ అద్భుతమైన సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ, రాష్ట్ర నలుమూలల ఆడబిడ్డ లందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, పేదవాడు గుడిసెలో ఉండకూడదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను ప్రవేశ పెట్టింది మన ప్రజా ప్రభుత్వం, రూపాయలు 500కే గ్యాస్ సిలిండర్, ఆనాడు అరివేస్తే ఉరి అని చెప్పిన కేసీఆర్ మన ప్రజా ప్రభుత్వంలో క్వింటాస్ అన్న వడ్లకు రూపాయలు500 బోనస్ కూడా ఇస్తున్నాం, కోటి మంది మహిళలను కోటీశ్వరుడు చేయాలని ఉద్దేశంతో మహిళా సోదరీమణులందరికీ వారి స్వయం ఉపాధి కొరకు వడ్డీ లేని రుణాలతో పాటుగా స్వయం ఉపాధి కొరకు ప్రభుత్వాన్ని నిధులను కూడా ఇస్తుంది ప్రజా ప్రభుత్వం, అదేవిధంగా రైతన్నలను రాజును చేయాలి అనే సంకల్పంతో ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ తో పాటుగా గిట్టుబాటు ధర పెట్టుబడి సాయం కింద రైతు భరోసాతో రైతన్నకు అండగా ఉంటుంది రేవంతన్న ప్రభుత్వం అదేవిధంగా ప్రతి కుటుంబా నికి రెండు వందల యూనిట్ల ఉచిత కరెంటు, పదేళ్లలో కెసిఆర్ ఇవ్వని రేషన్ కార్డులను మన ప్రభుత్వంలో అర్హత కలిగిన అందరికీ రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ సర్కార్ ది, ఊరూరా పల్లె పల్లెనా వాడ వాడనా అభివృద్ధి చెందడానికి వందల కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణాలు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజా ప్రభుత్వం లో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా ఈ ప్రజా ప్రభుత్వం చొరవ చూపుతోందని వివరించిన మైల జయరాం రెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల గ్రామ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ కంటెంట్ క్రియేటర్‌గా అవార్డ్ అందుకున్న శ్రావణ్

**మంగపేట, జూన్ 02, ప్రభాతవార్త.**
జిల్లాలోని పర్యాటక రంగ అభివృద్ధికి, ఇక్కడి అందాలను ప్రపంచానికి పరిచయం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తున్న యువ కంటెంట్ క్రియేటర్‌కు ప్రభుత్వ అధికారిక పురస్కారం దక్కింది. ములుగు జిల్లా ఉత్తమ కంటెంట్ క్రియేటర్‌గా గాజుల శ్రవణ్ కుమార్ జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన అధికారిక వేడుకల్లో ఒక ప్రత్యేకమైన గౌరవం లభించింది. మండలంలోని చెరుపల్లి కొత్తపేట గ్రామానికి చెందిన గాజుల శ్రవణ్ కుమార్ గౌడ్ పర్యాటక రంగంలో చేసిన విశేష కృషికి గాను జిల్లా ఉత్తమ కంటెంట్ క్రియేటర్ అవార్డును అందుకున్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు చేతుల మీదుగా శ్రావణ్ కుమార్ ఈ ప్రతిష్టాత్మక అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ముఖ్యంగా అవార్డుకు దారితీసిన శ్రావణ్ కుమార్ క్రియేటివిటీ అంత ములుగు అందాలను ప్రపంచానికి చాటడం ప్రకృతి రమణీయతకు, దట్టమైన అడవులకు, చారిత్రక కట్టడాలకు



ములుగు జిల్లా కేరాఫ్ అడ్రస్. లక్నవరం సరస్సు, బొగత జలపాతం, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, మేడారం సమ్మక్క సారలమ్మ వంటి ఎన్నో అద్భుతమైన ప్రాంతాల విశిష్టతను శ్రావణ్ తన డిజిటల్ కంటెంట్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఆధునిక సాంకేతికతను, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకుంటూ ములుగు జిల్లాలోని అన్వేషించని పర్యాటక ప్రాంతాలను సైతం తన వీడియోలు, ఫోటోల ద్వారా ప్రపంచానికి పరిచయం చేశారు. స్థానిక పర్యాటక రంగానికి శ్రావణ్ చేసిన కంటెంట్ క్రియేషన్ వల్ల జిల్లాకు పర్యాటకుల రాక పెరగడమే కాకుండా, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడటంలో పరోక్షంగా దోహదపడింది. మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు: అవార్డు ప్రధానం చేసిన అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లా లాంటి గిరిజన, అటవీ ప్రాంతాల్లో దాగి ఉన్న పర్యాటక సంపదను వెలికితీసి, డిజిటల్ ప్రపంచంలో జిల్లా కీర్తిని పెంచడంలో శ్రావణ్ కుమార్ లాంటి యువకులు పోషిస్తున్న పాత్ర అభినందనీయమని కొనియాడారు. జిల్లా కలెక్టర్ సైతం శ్రవణ్ సేవలను అభినందిస్తూ, భవిష్యత్తులో జిల్లా పర్యాటక శాఖకు మరింత మద్దతుగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు మంత్రి సీతక్క కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు ల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం నా జీవితంలో మరువలేని అనుభూతి అని అలాగే నా సొంత జిల్లా ములుగులోని అందాలను, సంస్కృతిని ప్రపంచానికి చూపించడమే నా లక్ష్యం. ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది అని శ్రవణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, చెరుపల్లి కొత్తపేట గ్రామస్తులు పాల్గొని శ్రావణ్‌కు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక గ్రామీణ ప్రాంత యువకుడు తన ప్రతిభతో జిల్లా స్థాయి గుర్తింపు తెచ్చుకోవడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# మండలంలో పార్టీలకతీతంగా తెలంగాణ సంబురం

**గోవిందరావుపేట ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం మండల వ్యాప్తంగా పార్టీలకతీతంగా ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలతో పాటు రాజకీయ పార్టీ కార్యాలయాల్లోనూ తెలంగాణ నినాదాలు మార్మోగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వెటర్నరీ ఆసుపత్రి, ఫారెస్ట్ ఆఫీస్‌లలో అధికారులు, సిబ్బంది తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలం లోని 18 గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో, పీఏసీఎస్ సొసైటీ కార్యాలయంలో సీఈఓ సమక్షంలో వేడుకలు నిర్వహించారు. అధికార పార్టీ, బీజేపీ, టీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో సైతం నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండా ఎగురవేసి మిఠాయిలు పంచుకున్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, పార్టీలకతీతంగా తెలంగాణ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని, పిలుపునిచ్చారు. పలుచోట్ల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోగా, మండలమంతా ‘జై తెలంగాణ’ నినాదాలతో హోరెత్తింది.



# ఏటూరునాగారం వార్త

## బర్ల గూడెం పంచాయతీలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడకలు

వెంకటాపురం ప్రభాతవార్త



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం బర్లగూడెం గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహించారు. బర్ల గూడెం గ్రామ పంచాయతీ లో సెక్రటరీ కోరం భాగ్యరాణి ఆధ్వర్యంలో సర్పంచ్ ఆదిలక్ష్మి జెండా ఎగురవేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ అవతరించి నేటికీ 12సంవత్సరాలు అయిందని అన్నారు. ఈ రోజు చాలా గొప్పగా చెప్పుకొదగిన రోజు అని కొనియాడారు. పరాయి పాలనా నుండి విముక్తి కల్గిన పరమ దినంఅని అన్నారు. ఎన్నో ప్రాణ త్యాగాలా వల్ల తెలంగాణ ని సాధించుకున్నామని తెలియచేశారు. జెండా కార్యమానికి గ్రామ పెద్దలు, యువత, పిల్లలు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు . పంచాయతీ లో జెండా ఎగరవేసి జయ జయహే తెలంగాణ గేయాన్ని అందరు ఆలపించారు. అనంతరం మిటాయిలు పంచుకొని జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. గ్రామ పంచాయతీ లో పండుగ వాతావరణం నెలకొందని ప్రజలు హార్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్స్, ఆశాలు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త ఏటూర్ నాగారం జూన్ 2:



బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్ నందు గల తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి మాజీ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రమని, తెలంగాణ సాధించిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ స్ఫూర్తితో తెలంగాణ సంక్షేమ పథకాలలో దేశంలోనే నెంబర్ వన్ గా కొనసాగిందని కొనియాడారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడ టానికి బంగారు తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఖజా పాషా, నూతి కృష్ణమూర్తి, పిఏసిఎస్ చైర్మన్ అశోక్ గౌడ్, మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి ,సర్దార్ పాషా, కుమ్మరి చంద్రబాబు, గండే పల్లి నర్సయ్య , దడిగల సమ్మయ్య, కాత యాదగిరి, నగేష్, కొండాయి చిన్ని, అంగాల వీరన్న, పర్వతాల ఎల్లయ్య ,బట్టు రమేష్ ,రాజేష్ తురం పద్మ, స్వరూప, విజయ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగ ఫలితమే ప్రత్యేక తెలంగాణ

**వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్**

వరంగల్ సిటి జూన్2 ప్రభాతవార్త

వర్ధన్నపేట నియోజకవర్గం 43వ డివిజన్ పరిధిలో నాయుడు పెట్రోల్ పంపు జంక్షన్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొని మొదట జాతీయ పతాకాన్ని, ఆ తర్వాత బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమకారులను, అమరవీరుల సేవలను తెలంగాణ సమాజం ఎన్నటికీ మరువదన్నారు. యువత, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు చేసిన



ఉద్యమ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ లో కాంగ్రెస్ పాలనొచ్చి మళ్ళీ ఆగమవుతున్నదని అన్నారు. ఈ సమయంలో తెలంగాణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డ పునరంకితమవ్వాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, డివిజన్ నాయకులు బి జయశంకర్, ఇల్లందుల రవి, కలకోట్ల క్రాంతి కుమార్, పోశాల సదనందం, మేకల సూరన్న, తేలు రాకేష్, ఉసిల్ల కిరణ్, ఉసిల్ల మల్లయ్య, యాడాల జగపతి, ఎండి జమీరుద్దీన్, మాచర్ల కుమారస్వామి, మేకల రాణి, నోముల షణ్ముఖ రెడ్డి, హనుమాన్ రెడ్డి, మైదం శేఖర్, ఎలీషా, రాంబాబు, శ్రీధర్, రాములు, వంశీ, ముత్తారెడ్డి, పవన్, రమేష్, సాజిద్, షకిల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే

**రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది**
**ప్రజల అభిమానాన్ని స్వాగతిస్తూ**
**ప్రజపాలన సాగిస్తున్నాం**
**రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం**
**సుభిక్షంగా సాగుతుంది**
**వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ**
**అధ్యక్షులు ఎండి అయూబ్**

వరంగల్ జూన్ 2 ప్రభాతవార్త

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు గౌరవించి అధికారం కట్టబెట్టారని ఆ అధికారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రికే దక్కుతుందని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అయూబ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ కడియం



కావ్య, వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు, వరంగల్ ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇనిగల వెంకట్రామిరెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలకు అన్ని కులాలకు అన్ని మతాలకు మేలు చేరే విధంగా కార్యక్రమాలు తీసుకుంటుందని అన్నారు. నూతనంగా అన్ని రకమైన పథకాలు ఏర్పాటు చేసుకుంటూ తెలంగాణను సర్వతో ముఖాభివృద్ధి వైపు పయనం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, కాంగ్రెస్ పార్టీ రథసారథి మహేష్ కుమార్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కొరకు రూపుదిద్దుకున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని అన్నారు. ఏ ఆశయాలతో తెలంగాణను సాధించుకున్నామో ఆ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి పాలాభిషేకం చేయడం తక్కువేనని ఈ సందర్బంగా తెలంగాణ పక్షాన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు మాజీ ఎంపీపీ సౌజన్య, చిలువేరు శీను వరంగల్ జిల్లా యూత్ నాయకులు కొరివి పరమేష్, దాడి శివ, కరాటే ప్రభాకర్, కమల్ పాషా, కోదాటి అనిల్, కరుణాకర్, జన్ను రవి, ఎర్రం కమల్, అయితే క్రాంతి, దినేష్ సతీష్ తుల రవి యాదగిరి సతీష్ జన్ను జేషన్ తాజమూర్ఖాన్ సత్తార్ అల్తాఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ ను ప్లాస్టిక్ రహిత జిల్లా గా మార్చడం మన అందరి బాధ్యత

**మంత్రి కొండా సురేఖ,**
**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

గీసుగొండ ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని చారిత్రాత్మక కాకతీయులు నిర్మించిన కుశమహల్ ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు మంగళవారం కనులపండువగా సాగాయి. ఈ సంబరాలలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ రహిత స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఆకట్టుకుంది. జిల్లా పంచాయతీ అధికారి కటకం కల్పన ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ శాఖ పక్షాన ఈ వైవిధ్యమైన స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక స్టాల్‌ను రాష్ట్ర అడవులు, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలుసందర్శించారు. స్టాల్‌లో ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ప్రదర్శనకు ఉంచిన స్టీల్ పాత్రలు, జనపనార (జూట్) బ్యాగులు, కాగితపు



సంచులను వారు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్ జిల్లాను సంపూర్ణ ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష ్యంగా అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవతో ప్రజల్లో విస్తృతంగా చైతన్యం తీసుకురావాలి అని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ మహమ్మారి వల్ల భూగర్భ జలాలు కలుషితమై, పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్లాస్టిక్ వాడకానికి చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇండ్లలో ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో స్టీల్ పాత్రలు, మట్టి పాత్రలు, జనపనార, కాగితపు సంచులను అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు పంచాయతీ రాజ్ శాఖ తీసుకుంటున్న ఈ చొరవను మంత్రి సురేఖ, కలెక్టర్ సత్య శారదలు అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వై. వి. గణేష్, డివిజనల్ పంచాయతీ అధికారులు వేదవతి, రాజీవ్ కుమార్, మండల పంచాయతీ అధికారులు తిరుణహరి శేషంజన్ స్వామి, పాక శ్రీనివాస్, కూచన ప్రకాష్, అంబటి సునీల్ కుమార్ రాజు, శ్రీధర్ గౌడ్ పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్, పృథ్వి, వినోద్, మురళి, ఈ పంచాయతీ ఆపరేటర్ లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ వార్త

# సొంతింటి కల సాకారం చేయడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న**
**మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ సత్య శారద**

వరంగల్ సిటి జూన్2 ప్రభాతవార్త



తెలంగాణ ప్రజల సొంతింటి కల ను సాకారం చేయడం ప్రజా ప్రభుత్వ లక్ష ్యం అని అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం వరంగల్ లోని తూర్పు నియోజక వర్గం పరిధిలోని 21, 32వ, డివిజన్లలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గద్దల స్రవంతి, కిన్నర సుశీల లు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లు పాల్గొని నూతన గృహ ప్రవేశాలకు రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా గృహప్రవేశం చేసిన దంపతులకు నూతన వస్త్రాలను మంత్రి సురేఖ అందచేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ఏర్పాడిన ప్రభుత్వం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్క అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని అన్నారు. కాగా ఇందిరమ్మ పథకం లో ఎంపికైన లబ్ధిదారులకు సొంత ఇంటి కల నెరవేరడం ఆనందదాయకమని లబ్ధిదారులు పేర్కొన్నారు. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో జెడ్పి సి ఓ రాంరెడ్డి, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు

వర్ధన్నపేట/జూన్ 2 ప్రభాత వా

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి.ఏ.సి.ఎస్) కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఛైర్మన్ కొడగాని రాజేష్ ఖన్నా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ వైస్ ఛైర్మన్ కుల్లా సోమన్న, సంఘం డైరెక్టర్లు, సి.ఈ.ఓ వెంకటయ్యతో పాటు సిబ్బంది ప్రసాద్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా ర్త్రాష అవతరణ దినోత్సవ వేడుకలు

**- ప్రజాసంక్షేమం - అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం**

**- ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వధ్యేయం అని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్రఅవతరణ దినోత్సవ వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, జనగామ మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి ముఖ్యఅతిథిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య పాల్గొని ముందుగా తెలుగుతల్లి విగ్రహానికి పూలుసమర్పించారు. అనంతరం అమరవీరుల స్థూపంవద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఆ తరువాత జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, తెలంగాణ రాష్ట్రగీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 13వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరామ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు, తహసీల్దార్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**- మహిళా సాధికారతకు జిల్లా ఆదర్శం..:**

తెలంగాణ రాష్ట్రఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో మహిళా సాధికారతకు ఊతమిచ్చే కీలక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 62ఎరువుల దుకాణాలను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి ముఖ్యఅతిథిగా ఆలేరు



ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం అనేకసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళలు వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి స్వయంఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. మహిళాసంఘాల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ ఎరువుల దుకాణాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతోపాటు మహిళలకు స్థిరమైన ఆదాయ వనరులుగా నిలుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి అంబికాసోనీ, డీఆర్‌డీఓ భాస్కర్, మహిళాసంఘాల ప్రతినిధులు, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ర్త్రాష ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించగా వేడుకలకు ముఖ్య అతిథిగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అనంతరం తెలంగాణ రాష్ట్రసాధనలో కీలకపాత్ర పోషించిన సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రఏర్పాటు లక్ష్యాలను సాకారంచేసే దిశగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతోందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళానాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

**- వీవర్స్ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాలు..:**

జనగామ పట్టణంలోని వీవర్స్ కాలనీలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ లకావత్, మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహంలో ప్రత్యేకపూజలు నిర్వహించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జనగామ పట్టణ సేవాదళ్ అధ్యక్షులు బిర్రు సత్యనారాయణ, బిర్రు రామకృష్ణ తల్లి లక్ష్మీ పార్థివదేహానికి ఆలేరుఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ లకావత్, మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**- బచ్చన్నపేటలో..:**

బచ్చన్నపేట మండలకేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్థానిక చౌరస్తాలోని అమరవీరులస్థూపం, ప్రజాకవి కాళోజీ నారాయణరావు, తెలంగాణ సిద్ధాంతకర్త



ప్రొఫెసర్ జయశంకర్ సార్, తెలంగాణ తల్లి విగ్రహాలకు ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ అల్వాల నర్సింగరావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మహమ్మద్ ఫిరోజ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరంఅధ్యక్షుడు కోనేటి స్వామి, గౌరవ సలహాదారులు నల్లగోని బాలకృష్ణ గౌడ్, ఫోరం గౌరవ సలహాదారులు బోడకుంటి మల్లయ్య, దొంతుల చంద్రమౌళి, అల్లాదుర్గం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రాపెల్లివెంకటేశ్వర్లు, గిరబోయిన బాలసిద్ధులు, ఎండి జావిద్, షబ్బీర్, ముసిని శ్రీశైలం గౌడ్, అఖిల్ మాల, మల్లయ్య, వార్డు సభ్యులు కర్రె ప్రశాంత్, మినలాపురం మల్లేశం పాల్గొన్నారు.

**- కొడకండ్లలో..:**

కొడకండ్ల మండలంలోని అన్నిగ్రామాల్లో పార్టీలకు అతీతంగా తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు సర్పంచ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలకేంద్రంలో సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ జెండాను ఎగుర వేయగా ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో అనిల్‌బాబు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శంకర్‌నాయక్, వ్యవసాయ మార్కెట్‌లో చైర్మన్ నల్లా అండాలు, ఎస్టీవోలో రాములు,



కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్, బీఆర్‌ఎస్‌పార్టీ కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షుడు సింధె రామోజీ, అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారులు జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణకోసం తమప్రాణాలను తృణప్రాయంగా భావించిన అమరవీరులకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్‌లు, వార్డుమెంబర్లు, ఏఎంసీ వైస్ చైర్మన్ సాయికృష్ణ, దేశగాని నాగరాజు,



తదితరులు పాల్గొన్నారు.

**- నర్మెటలో..:**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో కలకుంట్ల వెంకట రామానుజాచార్యులు, మండల పరిషత్ కార్యాలయంలో కావ్య శ్రీనివాస్, పోలీస్‌స్టేషన్లో సీఐ ముస్కు అబ్బయ్య, ఎస్ఐ నైనాల నగేష్, నర్మెట గ్రామపంచాయతీలో గోపగోని శ్రీధర్‌గౌడ్, పిఎసిఎస్‌లో నక్కల గట్టయ్య, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, కొమురవెల్లి దేవస్థానం కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి, టిఆర్‌ఎస్‌పార్టీ మండలశాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్ జాతీయజెండాలను ఆవిష్కరించి వందన సమర్పణచేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జనగామ టౌన్, జూన్ 2 ప్రభాతవార్త:

నేడు (బుధవారం) జనగామ జిల్లాకేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు 11కేవీ లైన్‌లో ఉదయం 8గంటల నుంచి 11.30గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందని జనగామ టౌన్-1 ఏఈ సౌమ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని కృష్ణ కళామందిర్ ఏరియా, రెడ్డిస్ట్రీట్, మీసేవ రోడ్, పోలీస్‌స్టేషన్ రోడ్, మార్కెట్ ఏరియా, బీరప్పగడ్డ, నెహ్రూపార్కురోడ్డు, ఓల్డ్ బీట్ బజార్, మీసేవ బ్యాక్‌సైడ్ ఏరియాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ వినియోగదారులు సంస్థ సిబ్బందితో సహకరించాలని ప్రకటన ద్వారా కోరారు.

## ఏటీఎం కార్డుమార్చి రూ.27వేల మోసం..!

**- నిందితుడికి మూడేళ్ల జైలుశిక్ష**

జనగామ, జూన్ 2 ప్రభాతవార్త:

ఏటీఎం కార్డుమార్చి ఖాతా నుంచి రూ.27వేల నగదును అక్రమంగా డ్రాచేసి మోసానికి పాల్పడినవ్యక్తికి జనగామ కోర్టు మూడు సంవత్సరాల సాధారణ జైలుశిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధించింది. జనగామ పట్టణంలోని ఎస్‌బీఐ ఏటీఎంలో 2025, మే 23న సాయంత్రం భూక్యభాస్కర్ అనే వ్యక్తి డబ్బులు డ్రా చేసేందుకు వెళ్లాడు. ఈ సమయంలో అక్కడికివచ్చిన ముళ్లపూడి వెంకట కోటేశ్వరరావు ఏటీఎం పనిచేయడం లేదని నమ్మబలికి, మాటల్లో పెట్టి ఫిర్యాదిదారుడి ఏటీఎం కార్డును తీసుకుని తనకార్డును అతనికి ఇచ్చి వెళ్లిపోయాడు. అనంతరం భాస్కర్ ఖాతానుంచి రూ.27వేల నగదును డ్రా చేయగా, ఫోన్‌కు వచ్చిన సందేశంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు జనగామ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ ఎం.భరత్ కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 2025, జూన్ 13న నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన జనగామ ప్రథమ శ్రేణి మేజిస్ట్రేట్ జి.శశి నిందితుడిని దోషిగా తేల్చి మూడు సంవత్సరాల సాధారణ జైలుశిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. కేసువిచారణలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.అనిల్‌కుమార్ వాదనలు వినిపించగా, జనగామ ఇన్‌స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు పూర్తయింది.

## మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

బచ్చన్నపేట, జూన్ 2 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఆర్థికంగా స్వావలంబన కల్పించి వారిని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమని బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ అల్వాల నర్సింగారావు, ఏపీఎం రవి, మండలసమాఖ్య అధ్యక్షురాలు పచ్చిమడ్ల స్వప్న అన్నారు. మంగళవారం బచ్చన్నపేట మండలకేంద్రంతో పాటు ఏడు క్లస్టర్ గ్రామాల్లో స్థానిక సర్పంచ్‌ల ఆధ్వర్యంలో మహిళాశక్తి రైతుసేవా కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళాసంఘాల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు,



విత్తనాలు, పురుగుమందులు తదితర వ్యవసాయ సంబంధిత సామగ్రి ఈ కేంద్రాల ద్వారా అందుబాటులో ఉంటాయని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా నిర్వహించబడుతున్న ఈ కేంద్రాలు గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు వ్యవసాయ రంగానికి కూడా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి శరత్ చంద్ర, సీసీలు విజయలక్ష్మీ, నర్సింహులు, యాదగిరి, రఘు, మహిళా సంఘాలసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**నర్సంపేట,జూన్ 2,(ప్రభాతవార్త)**

తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ చైర్పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ



రామానంద్,వైస్ చైర్మన్ గంధం నరేందర్,పీసీసీ సభ్యులు పెండెం రామానంద్,నర్సంపేట టౌన్ ప్రెసిడెంట్ పంబీ వంశీ,పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ధోని కీర్తన,నర్సంపేట మండల అధ్యక్షుడు కత్తి కిరణ్,కౌన్సిలర్లు బత్తిని రాజేందర్,వేముల సంధ్య సాంబయ్య,పొన్నాల మనీషా,ఠీకటి స్వరూప ఓదేలు,కాంపెల్లి విణ విజేందర్ రెడ్డి,వేల్పుల శ్రీలత,మాదాస్ రవి,ఎలకంటి విజయ్ కుమార్,బాణాల ప్రసన్న,మేఘన శ్యామ్,మత్తు రాథోడ్,ఇస్లావత్ రామ గోపి,హయుబ్,సీనియర్ నాయకులు చింతల సాంబరెడ్డి,బైరి మురళి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్,దండం రతన్ కుమార్, రవి,మధు, శీను,అరుణ,పద్మ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ **ఆధ్వర్యంలో...**

తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ



సందర్భంగా నర్సంపేట పట్టణంలోని అమర వీరుల స్థూపానికి నివాళర్పించి గులాబీ జెండా,జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరికీ నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్,పట్టణ పార్టీ అధ్యక్షులు,జిల్లా నాయకులు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి, బిఆర్టీయు జిల్లా అధ్యక్షులు, రూరల్ మండలం మాజీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,వార్డు అధ్యక్షులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు,మహిళా విభాగం బాధ్యులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, యువజన విభాగం బాధ్యులు,పట్టణ పార్టీ ముఖ్య నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**-తెలంగాణ జన సమితి** ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ జెండా ఆవిష్కరణ చేయగా జిల్లా అధ్యక్షులు ఎస్.కె.జావిద్, రాష్ట్ర కమిటీ సభ్యులు గుంటి రామ్‌చందర్, డా.జగదీశ్వర్, బొనగాని రవీందర్, సోల్తి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. బిజెపి పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకుడు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి జెండా ఆవిష్కరణ చేయగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

అదేవిధంగా పలు ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాలు, ప్రైవేటు కార్యాలయాలలో జెండా ఆవిష్కరణలు నిర్వహించారు.

**నెక్కొండలో...**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక నెక్కొండ గ్రామపంచాయతీ



కార్యాలయ ఆవరణలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు.నెక్కొండ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి,జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామపంచాయతీ సిబ్బందికి సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ చేతుల మీదుగా సిబ్బందికి బ్లౌజులు,జాప్రాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగం శ్రావణి, గ్రామపం చాయతీ ఈవో సదానందం,వార్డు సభ్యులు మెరుగు విజయ్,భూక్య రవికుమార్,కండిక ఉమ,యాట శ్రావణి,మోటం మోనిక,మహద్ అమీర్, చల్లా విష్ణువర్ధన్,రావుల మధుకర్ రెడ్డి, దేవనబోయిన విజేందర్, రామరావు శిరీష,కక్కెర్ల విజయ,ముద్రబోయిన శ్రీకాంత్, చొప్పరి జ్యోతి,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పర్యావరణ అవగాహన పోటీలు

**నర్సంపేట,జూన్ 2,(ప్రభాతవార్త)**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పర్యావరణ అవగాహన పోటీలు నిర్వహించారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గత 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సౌజన్యంతో జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న కాలుష్య నివారణ,పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్),నర్సంపేటలో విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈకో క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.రాంబాబు ఆధ్వర్యంలో వ్యాసరచన,వక్తృత్వం, పోస్టర్ మేకింగ్ విభాగాలలో పోటీలు నిర్వహించారు.కాలుష్య రహిత తెలంగాణ హరిత



తెలంగాణ,పర్యావరణ పరిరక్షణలో యువత పాత్ర,ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం వంటి అంశాలపై విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యం మానవ ఆరోగ్యంపై,జీవ వైవిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు రాయబారులుగా మారి సమాజంలో అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. ఈకో క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.రాంబాబు మాట్లాడుతూ పర్యావరణ సమస్యలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత,సామాజిక బాధ్యత మరియు పర్యావరణ స్పృహను పెంపొందించే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహించినట్లు పేర్కొన్నారు.పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ బైరి సత్యనారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ,స్టాఫ్ క్లబ్ కార్యదర్శి ఎం.ఎం.కె. రహీముద్దీన్, అధ్యాపకులు,అ ధ్యాపకేతర సిబ్బంది,ఈకో క్లబ్ సభ్యులు,ఎన్‌సిసి క్యాడెట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థికి సన్మానం

**చెన్నారావుపేట,జూన్ 2,(ప్రభాతవార్త)**

చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బూర వినయ్ కుమార్‌ను తెలంగాణ రాష్ట్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మంగళవారం లింగాపురం గ్రామ సర్పంచి పురం అనిత రాంబాబు శాలువతో సత్కరించారు.ఇటీవలే పదవ తరగ లో మండల ద్వితీయ స్థానం మార్కులు పొందిన వినయ్ కుమార్ ప్రతిష్టాత్మక మేధా ట్రస్ట్ వారి రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్టులో ఎంపికై హైదరాబాద్‌లోని కార్పొరేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్య ఉన్నత విద్య ఉచితంగా పొందబోతున్నాడు.వినయ్ కుమార్ యొక్క పూర్తి ఖర్చు మేధా ట్రస్ట్ వారే భరిస్తారు.లింగాపురం గ్రామంలో మేస్త్రి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న బూర లక్ష్మణ్ కుమారుడు తన ప్రతిభతో నాణ్యమైన విద్యను ఉచితంగా పొందడం తన తోటి విద్యార్థులకు, లింగాపురం గ్రామానికి స్ఫూర్తిదాయకమని సర్పంచ్ వినయ్‌ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల




ప్రధానోపాధ్యాయులు ఇంద్ర కరుణాకర్ రెడ్డి,విద్యార్థి కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయులు సురేష్, రమణయ్య, పద్మ, వీరస్వామి, పరమేశ్వర్ పాల్గొన్నారు.




# సొంతగూటికి బొజ్జ సుమలతకృష్ణంరాజు

**నర్సంపేట,జూన్ 2,(ప్రభాతవార్త)**



స్వతంత్ర అభ్యర్థి బొజ్జ సుమలతకృష్ణంరాజు(సర్పంచ్) సొంతగూటికి చేరారు.మంగళవారం నర్సంపేట మండలం రాజేశ్వర్‌రావు పల్లి గ్రామం సుమారుగా 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో నిరుపేదల ఆశాజ్యోతి పేదల పెన్నిధి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి బొజ్జ సుమలతకృష్ణంరాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ రెడ్డి గణేష్,వార్డ్ నెంబర్ స్రవంతి రమేష్, ముదిరాజ్ సంఘ కుల పెద్దమనిషి కీసర నరేష్,మాజీ ఎంపిటిసి బొజ్జ శంకర్,మోటం సాంబయ్య,బొజ్జ సుధాకర్,తాటికొండ కుమార్,బొజ్జ అనిల్,బొజ్జ శివ,కీసర శ్రీకాంత్,రాములు, రాజేశ్వరరావు, అనుష,రాజ్ కుమార్,శ్రీను,రాగుల్,సుజాత,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మజ్జిగ పంపిణి



**నెక్కొండ,జూన్ 2,(ప్రభాతవార్త)**

ఉచిత మజ్జిగ పంపిణీని మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు.మంగళవారం తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జెండా ఆవిష్కరణ అనంతరం తెలంగాణ తల్లి సెంటర్లో నెక్కొండ పట్టణానికి చెందిన దాసరి శ్రీనివాస్ (నిలగిరి మెస్ అండ్ రెస్టారెంట్ )వారు ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా దాసరి శ్రీనివాస్‌ని అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ నెంబర్ గటిక అజయ్ కుమార్,సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివ కుమార్,మాజీ ఎంపీపీ జాటోతు రమేష్ నాయక్,మాజీ జెడ్పిటిసి సరోజహరి కిషన్ నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య,కట్కూరి నరేందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీలు దొనకొండ సారంగపాణి,కర్నూరపు శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బొల్లెబోయిన విరస్వామి,కారింగుల సురేష్ గౌడ్,వాగ్య నాయక్,సర్పంచ్ గడ్డం సురేష్,మాజీ సర్పంచ్ లు మాదాసు రవి,బాధవత్ రవి,రమేష్,శీలం వెంకన్న,మాజీ ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రం,దాసరి శ్రీనివాస్,మాజీ రామాలయం కమిటీ చైర్మన్ పొడిశెట్టి సత్యం,ఈదునూరి వెంకన్న,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు,యూత్ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**చెన్నారావుపేట,జూన్ 2,(ప్రభాతవార్త)**



వ బోడ మాణిక్యం తండా గ్రామంలో బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంగళవారం పంపిణీ చేశారు బోడ సుగుణ ఇటీవల అనారోగ్యానికి గురైంది ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులతో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంది.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో రూపాయలు 19,000 సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు అయింది.అట్టి చెక్కును సర్పంచ్ ఉమా మోహన్ నాయక్ అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీదేవి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య నర్సు నాయక్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రవాణాకు కొత్త నిబంధనలు అమలు

**గణపురంలో ట్రాక్టర్‌కు రూ.3,500 ధర ఖరారు**

**నిబంధనలు అతిక్రమిస్తే వాహనాల సీజ్**

గణపురం, జూన్ 02, ప్రభాత వార్త,

ఇసుక రవాణాపై కొత్త నిబంధనలను అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ అడ్లూరి రాజేశ్వరావు, ఎంపీడీవో భాస్కర్, ఎస్ఐ అశోక్, ఏఎంవీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇసుక



రవాణా సమయం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే అనుమతి ఉందని, ప్రభుత్వ సెలవు రోజుల్లో పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. ట్రాక్టర్ యజమానులు తమ వాహనాల ఆర్ సీడ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలతో తాసిల్దార్ కార్యాలయంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. గణపురం మండలంలో ట్రాక్టర్‌కు రూ. 3,500 ధరను ఖరారు చేసినట్లు తెలిపారు. నిర్ణయించిన ధరకు మించి వసూలు చేయరాదని, ఎవరైనా అధిక ధరలు వసూలు చేస్తే 100కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.




జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు


## గ్రామీణ ప్రసూతి సహాయకురాలు మంత్రసాని కి సన్మానం

**అవతరణ సందర్భంగా భూమమ్మను సన్మానించిన సర్పంచ్**

గణపురం, జూన్ 02, ప్రభాత వార్త,



ఆసుపత్రులు, డాక్టర్లు అందుబాటులో లేని కాలంలో గ్రామాల్లో ఎంతో కీలక పాత్ర పోషించి గర్భిణి ప్రసవం సమయంలో అవసరమైన జాగ్రత్తలు తీసుకుని, సురక్షి తంగా బిడ్డ పుట్టేందుకు సహాయం చేసిన గాంధీనగర్ గ్రామానికి చెందిన గ్రామీణ ప్రసూతి సహాయకురాలు మంత్రసానికితూముల భూమమ్మను రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ ప్రయివేటు రంగాల్లో సేవలు అందించిన వారిని గుర్తించి వారిని సన్మానించడం జరుగుతుందని గాంధీనగర్ గ్రామ సర్పంచ్ డా:ఇంజపెల్లి శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ మూలాలను గుర్తు చేసుకొని. మంత్రసానితనంచేసిన తూముల భూమమ్మ మేడి పెల్లి ఈశ్వరమ్మ ల సేవలు గుర్తుచేసుకొని ఈశ్వమ్మ గత కొద్ది సంవత్సరాలక్రితమే మృతి చెందగాతూముల భూమమ్మను రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ లో జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి పిలిపించి భూమమ్మ ను సన్మానించడం జరుగుతుందని సర్పంచ్ శ్రీనివాస్ తెలిపారు. ఆమె పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. జెండా పండుగ కు హాజరైన ప్రజలు మాజీ ప్రజా ప్రతినిదులు. సర్పంచ్ ఆలోచన విధానాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ బరిగెల శోభ బిక్షపతి. పంచాయతీ కార్యదర్శి చంద్రగిరి రాకేష్. పాలక వర్గం సభ్యులు. ఇందిరమ్మ కమిటి సభ్యులు మాజీ ప్రజా ప్రతినిదులు గ్రామైక్య సంఘాలలీడర్లు సభ్యులు సి ఏ లు విప ఓ లు అంగన్వాడీ టీచర్లు. ఆశ వర్కర్లు. గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గాంధీనగర్ గ్రామంలో పేద కుటుంబాలకు సాయం

గణపురం, జూన్ 02, ప్రభాతవార్త,



మండలంలోని గాంధీనగర్ గ్రామంలో పేదరికంలో ఉన్న తూముల భూమామ్మ, సెగ్గం వెంకటేష్, కుటుంబాలకు సోమవారంతెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థకు చెందిన కానిస్టేబుళ్ల ఆధ్వర్యంలో సాయం అందించారు. తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థకు చెందిన కానిస్టేబుళ్ల ఆధ్వర్యంలో అవసరంలో ఉన్నవారికి సహాయం చేసే బృందం ద్వారా నిత్యావసర సరుకుల కిట్లు అందజేశారు. అదేవిధంగా లక్ష్మీ మ్స్ అమ్మ ఫౌండేషన్ వారు 25 కిలోల బియ్యం అందించారు. ఈ సంస్థ ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా భూపాలపల్లి ప్రాంతంలో సహాయం కోసం ఎదురు చూస్తున్న 111 మంది నిరుపేదలకు సహాయం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ రోజు గాంధీనగర్ గ్రామ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్, ఆధ్వర్యంలో ఈ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ మ్స్ అమ్మ ఫౌండేషన్ నిర్వాహకులు చింతనిప్పుల వెంకన్న, గ్రామ సర్పంచ్ ,సెగ్గం శ్రీనివాస్, తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ అవిర్భావ దినోత్సవం

మొగుళ్లపల్లి, జూన్ 02, ప్రభాత వార్త:

మండలంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో సురేందర్. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సునిత, ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యాదికారి, పోలీస్ స్టేషన్లో ఎస్సై సురేష్ మండలంలోని గ్రామపంచాయితి కార్యాలయల్లో ఆయా గ్రామాల సర్పంచ్ లు బస్టాండ్ ఆవరణలో ఆయా పార్టీల అధ్యక్షులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల పలితంగా మనకు తెలంగాణ ఏర్పాడిందనీ వారు చేసిన పోరాటం వలనే మనము ఈ రోజు ఇలా ఉన్నామని వారు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ సంబరా ల్లో కళాకారులు చేసిన ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకున్నాయి. అధికా రులు, ప్రజాప్రతినిధులు ఈ పంచాయతీ కంప్యూటర్ అపరేటర్లు పాల్గొన్నారు..




## చిట్యాల లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చిట్యాల, జూన్ 2 ప్రభాతవార్త :



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు, వివిధ పార్టీల నాయకులు , గ్రామపంచాయతీలలో సర్పంచులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వసంతరావు, పోలీస్ స్టేషన్ లో సీఐ మల్లేష్, వ్యవసాయ మార్కెట్ లో చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయశ్రీ, సివిల్ ఆసుపత్రిలో సూపరిండెంట్ శ్రీకాంత్, పిఎసిఎస్ కార్యాలయం లో చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీదేవి, ఎమ్మార్సీ లో ఎంఈఓ కోడెపాక రఘుపతి, కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపల్ సుమలత, హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయుడు రఘుపతి, ఎస్సీ బాలుర వసతి గృహంలో వార్డెన్ వేణు సింగ్, బీసీ బాలుర వసతి గృహంలో వార్డెన్ సతీష్, బాలికల వసతి గృహంలో మ్యాట్రిన్ అరుణ, కాకతీయ హై స్కూల్ లో కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, అల్లం రవీందర్, బుర్ర వెంకటేష్ గౌడ్ లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఎస్సై పోచంపల్లి సతీష్, ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాల పునాదులపైనే తెలంగాణ

**చిద్నేపల్లి సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి**

కాటారం, జూన్ 2, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిదినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ ప్రజలందరికీ ఆయన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోగలిగామని గుర్తుచేశారు. స్వరాష్ట్రంలో గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన ప్రతి ఒక్కరినీ స్మరించుకుంటూ, వారికి గ్రామస్తులంతా ఘన నివాళులు అర్పించారు . ఈ వేడుకల్లో ఉప సర్పంచ్ కోరాల రాజయ్య, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, వార్డు సభ్యులు కాయిరి బాలమ్మ పోషమల్లు, సోదరి రజిత సంతోష్, బౌతు అరుణ మధుకర్, నగరపు రజనీకాంత్, భౌతు ప్రభాకర్, మురుకుట్ల సుశీల రాజయ్యతో పాటు విద్యాశాఖ సిబ్బంది, చిదినేపల్లి ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి మ్, దంతలపల్లి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, వెంకన్న, అంగన్వాడీ టీచర్ కళ్యాణి, గ్రామ పెద్దలు మంతెన రాజయ్య, జాడి శ్రీధర్, జూకంటి రమేష్, బాల్నే ప్రవీణ్, బాసాని రాజు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు

గణపురం, జూన్ 02, ప్రభాతవార్త,



గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కెటిపిపిలో ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమంలో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించే వృత్తిపరమైన ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని సోమవారం జెన్కో ప్రాజెక్ట్ ఆసుపత్రిలో కేటీపిపి సిఈ శ్రీ ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. విద్యుత్ కేంద్రంలో డస్ట్ పోలీషన్ వాతావరణంలో రాత్రింబవళ్లు నిరంతరం శ్రమిస్తున్న ఉద్యోగుల ఆరోగ్యాన్ని పర్యవేక్షి ంచడం, వారికి మెరుగైన వైద్య సంక్షేమ పరీక్షలు నిర్వహించి అందరికీ ఆరోగ్యం బాగుండాలనే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా నిపుణులైన వైద్య బృందంచే అన్ని రకాల వ్యాధులకు వైద్య వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వటం జరుగుతుందని, ఈ పరీక్షలను మూడు రోజుల పాటు నిర్వహిస్తారని. ఈ సందర్భంగా ఉద్యోగులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని వాటిలో రక్త మూత్ర పరీక్షలు, ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్ష, వినికిడి సామర్థ్య పరీక్ష, కంటి చూపు పరీక్షలు, అలాగే రక్తపోటు, రక్తంలోని చక్కెర స్థాయిలు, ఇతర సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని సీఈ శ్రీప్రకాష్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ ఉన్నతాధికారులు, ఇంజనీర్స్ అసోసియేషన్ సంఘం నాయకులు, 0!!లీ కార్మిక సంఘాల నాయకులు, ఆర్టిసన్ కార్మిక నాయకులు, మహిళా ఉద్యోగులు, ప్రతినిధులు జెన్కో ప్రాజెక్ట్ హాస్పిటల్ డాక్టర్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం జీపీలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

బయ్యారం, జూన్ 2, ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రం మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలందరు కలసికట్టుగా పోరాడి సాదించుకున్న రాష్ట్రం 11ఏళ్లు పూర్తిచేసుకొని 12వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్రసాధనలో ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగరాజు, ఎంపిడిఓ దిపిక, ఉపసర్పంచ్ ఉమ, వార్డు సభ్యులు శాంత, ఉమాదేవి, సునిత, సరోజ, వీరారెడ్డి, కిసాన్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు, సోమిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, భద్రయ్య, జనార్ధన్, రేణుక, భవాని, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, లింగయ్య, శ్రీనివాస్, బాబు, మల్లయ్య, లింగయ్య, సోమిరెడ్డి, యాదగిరి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడులో వైభవంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

బయ్యారం, జూన్ 2, ప్రభాతవార్త:



బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సర్పంచ్ పానుగోతు వెంకన్ననాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఏళ్లకు ఏళ్లుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకున్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మిక, కర్షక, మహిళలకు సర్పంచ్ అభినందనలు తెలిపారు. అన్ని రంగాల్లో ఉప్పలపాడు గ్రామపంచాయతీ ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో ముందుకు వెళ్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోడి మమత, కేతమళ్ల, చిన్న వీరన్న, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

చిన్నగూడూరు, జూన్ 2, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నగూడూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహశీల్దారు కార్యాలయంలో డిటి రాములు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుజాత, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కుశకుమార్, ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు రాష్ట్ర అవతరణ వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి ఘన నివాళులు

గార్ల, జూన్ 2, ప్రభాతవార్త:



గార్ల మండలం ఉద్యమకారుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరుల ఆశయ సాధనకై ఉద్యమకారులు పనిచేయాలని, ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం కేకే కమిటీ వేసినందున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యమకారునికి సముచిత స్థానం కల్పించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు భూక్య నాగేశ్వర్‌రావు, జంపాల విశక్వ, శ్రీను, జగం శ్రీను, జగదీష్, జానీమియా, గణేష్, సాగర్, వీరస్వామి, కోలాకుమార్, రుక్మారావు, వెంకట్, సునిత, వనిత, నాగచారి, యాకుబ్‌పాషా, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాల వల్లే తెలంగాణ సాధ్యం

**-సర్పంచ్ సరస్వతిరాందాస్‌నాయక్**

బయ్యారం, జూన్ 2, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని సింగారం గ్రామంలో సర్పంచ్ సపవత్ సరస్వతిరాందాస్‌నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోట్లాది ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం, అమరుల ఆశయాలకు అక్షరరూపం తెలంగాణ, సంక్షేమం, అభివృద్ధి రెండు రెక్కలుగా ప్రజాపాలనలో తెలంగాణ ప్రగతి శిఖరాల వైపు సాగిపోతూ దేశానికే దిక్సూచిగా నిలుస్తున్న సందర్భంగా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత, ఉప సర్పంచ్ మమత, వార్డు సభ్యులు అనిల్‌కుమార్, మనిషా, లాల్య, భద్రునాయక్, సరిత, అనిత్, స్వరూప, మహేష్, శంకర్, పద్మ, సుగుణ, గోపాల్‌నాయక్, సీతారాములు, వెంకన్న, రవి, బిక్కు, వీరన్న, వెంకన్న, బాలకృష్ణ, సంతోష్, హరిష్, గోపి, ఉప్పలయ్య, పంచాయతీ సిబ్బంది, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

గార్ల, జూన్ 2, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించు కొని మండలకేంద్రంలోని నెహ్రూ సెంటర్‌లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలపార్టీ కార్యనిర్వహణ అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణగౌడ్ నాయకులతో కలసి నెహ్రూ విగ్రహం వద్ద సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గార్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతిహథిరాం నాయక్, ఉప సర్పంచ్ మహ్మద్ జరీనాబేగం రహీంఖాన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలుజీవితం గడిపిన గార్ల నివాసి కోలా కుమార్‌గౌడ్‌ని శాలువాతో సత్కరించారు. నాయకులు రాము, హథిరాం, వార్డు సభ్యులు శ్రీనుగౌడ్, ఇమ్రాన్, నాయకులు ప్రశాంత్, శ్రీను, వెంకటేశ్వర్లు, వినయ్, వెంకన్న, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## జెఈఈ అడ్వాన్స్‌లో మెరిసిన తనయ్

గార్ల, జూన్ 2, ప్రభాతవార్త:



భారతదేశంలో ప్రతిష్టాత్మకమైన ఐఐటిలలో ప్రవేశం కోసం నిర్వహించే జెఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో గార్ల మండలం మర్రిగూడెం మాజీ సర్పంచ్ మూడు నందులాల్- విజయలక్ష్మి దంపతులు కుమారుడు మూడ్ తనయ్ ఆల్ ఇండియా ఎస్టీ కెటగిరిలో 28వ ర్యాంకు, ఓపెన్ కెటగిరిలో 5261ర్యాంకు సాదించి గార్ల మండల కీర్తిని పెంచారు. మొదటి ప్రయత్నంలోనే 28వ ర్యాంకు సాదించడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్థులు గర్వపడుతున్నట్లు తెలిపారు. ర్యాంకు సాదించడం పట్ల సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సర్పంచ్‌లు భూక్య రాంసింగ్, బానోత్ పార్వతిహతిరాంనాయక్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గంగావత్ రాంసింగ్‌నాయక్, మాజీ జెడ్పిటిసి ఝాన్సీ లక్ష్మి, ప్రముఖులు గుండా వెంకటరెడ్డి, వెంకట్‌లాల్, రమేష్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## జగ్గుతండాలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బయ్యారం, జూన్ 2, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని జగ్గుతండా గ్రామ పంచాయతీలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. పంచాయతీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సర్పంచ్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి, వార్డు సభ్యులు సావిత్రి, యాకేష్, రూపేష్, పావని, స్వాతి, దుర్గారావు, లలిత, కవిత, రాఘవేంద్రరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామస్థులు, యువత, అంగన్వాడిటీచర్లు, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు, పంచాయతీ సిబ్బంది భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## బయ్యారంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

బయ్యారం, జూన్ 2, ప్రభాతవార్త:



బయ్యారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడివో దీపిక, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు నాగరాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విజయ్‌కుమార్, పోలీస్ స్టేషన్‌లో సీఐ రవీందర్, ఫారెస్ట్ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ రవికిరణ్, యునాని వైద్యశాలలో డాక్టర్ శంకర్, సొసైటి కార్యాలయంలో చైర్మన్ మూల మధుకర్ రెడ్డిలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మండల ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటి తహశీల్దార్ సునిల్, ఆర్.ఐ సందీప్, ఉపేందర్, వెంకన్న, గౌసపాషా, ప్రసాద్, చిరంజీవి, ప్రభాకర్, ఆయా పార్టీల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలనతోనే పేదల సొంతింటి కల సాకారం

**చిన్న నాగారంలో ఘనంగా 23 ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహప్రవేశాలు**

ఇనుగుర్తి, జూన్ 2, ప్రభాతవార్త:



ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 23 ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని, తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్లు మంజూరు చేయగా మహబూబాబాద్ నియోజకవర్గానికి 4,500 ఇళ్లు కేటాయించినట్లు తెలిపారు. చిన్న నాగారంలో 31 మందికి ఇళ్లు మంజూరు కాగా, నిర్మాణం పూర్తయిన 23 ఇళ్లలో నేడు గృహప్రవేశాలు జరగడం ఆనందదాయకమన్నారు. నేటి నుంచే రెండో విడత ఇళ్ల మంజూరు పత్రాలు కూడా అందజేస్తామని, అర్హులెవరూ అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన కొనసాగుతోందని.. రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు, కొత్త రేషన్ కార్డులు, రూ.500 కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ తదితర ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకే చేరుస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్ననాగారం సర్పంచ్ చెడుపాక సుజాత యాకయ్య, మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి రమేష్, మహబూబాబాద్, ఇనుగుర్తి, నెల్లికుదురు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ వార్డుల కౌన్సిలర్లు, సర్పంచులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పార్టీ నాయకులు, యువజన సంఘాల సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

నర్సింహులపేట, జూన్02 ప్రభాతవార్త



నర్సింహులపేట మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ గేయాన్ని ఆలపించారు. రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో కార్యాలయంలో రాధిక, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వెంకన్న, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ సమ్మెట రాము గౌడ్, గ్రామ పంచాయతీలో సర్పంచ్ పెద్దమాముల యాకయ్య, వెలుగు సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం రాములు నాయక్, రైతు వేదిక కార్యాలయంలో ఏఓ వినయ్ కుమార్, మండల విద్యా వనరుల కార్యాలయంలో విద్యాధికారి రామ్మోహన్ రావు, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్ లు జెండాను ఎగరవేశారు. తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ వేడుకల్లో అంబేద్కర్ యువజన సంఘాలు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామైక్య సంఘాలు, కెవిపిఎస్ నాయకులు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే వేదికపై ఐదు తరాలు వైభవంగా మామిడి కుటుంబ ఆత్మీయ సమ్మేళనం

ఇనుగుర్తి, జూన్ 2, ప్రభాతవార్త:



మామిడి నరసయ్య–కాంతమ్మ దంపతుల వంశవృక్ష ఆత్మీయ సమ్మేళనం ఇనుగుర్తి మండలం అయ్యగారిపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా జరిగింది. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన ఐదు తరాలకు చెందిన కుటుంబ సభ్యులలో కుమారులు, కుమార్తెలు, కోడళ్లు, అల్లుళ్లు, మనుమలు, ముని మనుమలు అంతా ఒకే వేదికపైకి చేరుకొని పచ్చని ప్రకృతి ఒడిలో ఆత్మీయతలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారి కుమార్తెలు గుండ్ల మంగమ్మ–రామయ్య, శ్రీరామ్ సరోజన–వీరయ్యలతో పాటు కుమారుడు మామిడి సోమయ్య–చిలుకమ్మ దంపతులకు కుటుంబసభ్యులు ఘనంగా షష్టిపూర్తి మహోత్సవం నిర్వహించారు. అలాగే చిన్న కుమారుడు సారయ్య–సుభద్ర దంపతుల 45వ వివాహ వార్షికోత్సవాన్ని కూడా అంగరంగ వైభవంగా జరిపారు. ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సన్మానాలతో ఉత్సాహంగా సాగిన ఈ వేడుక కుటుంబ బంధాలకు అద్దం పట్టింది. భవిష్యత్ తరాలకు కుటుంబ విలువలందించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ మహత్తర కార్యక్రమాన్ని మనుమలు మామిడి అశోక్, శ్రీనివాస్, కిరణ్, ప్రదీప్, సోమన్న, ప్రమోద్, రాజులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

## తెలంగాణ పోలీస్‌శాఖ దేశంలోనే అత్యుత్తమ పోలీస్ వ్యవస్థ

**-జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్**

మహబూబాబాద్ టౌన్, జూన్2, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ శబరీష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అత్యుత్తమ పోలీస్ వ్యవస్థలలో ఒకటిగా గుర్తింపు పొందిందని తెలిపారు. ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తూ తెలంగాణ పోలీసుల ప్రతిష్టను మరింత పెంచేందుకు ప్రతి ఒక్కరు అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం విశిష్ట సేవలు అందించిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ సేవా పథకాలను జిల్లా ఎస్పీ అందజేసి అభినందించారు. జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

మరిపెడ, జూన్ 2:(ప్రభాత వార్త);



తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ:తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మరిపెడ తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు: నిర్వహించారు. తహసీల్దార్ కొండపల్లి కృష్ణవేణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయి వర్ధన్ రెడ్డి, వీరలక్ష్మి ౣ, జీపీఓలు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు: మరిపెడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో బి. వేణుగోపాల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ పుల్లారావు, ఎంపీఓ సోమ్లాల్ భీమా, పంచాయతీరాజ్ ఏఈ అజయ్, సీనియర్ అసిస్టెంట్ సౌజన్య, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో వైభవంగా వేడుకలు: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు లూనావత్ రమేష్, తిరుపతి నాయక్, పానుగోతు రాములు, సురేష్, మెరుగు రాము, బోడా భాస్కర్, కాంతమ్మ, కరణ్ సింగ్, నీలా లచ్చిరామ్, బేబీ రవి, గంట్ల గౌతంరెడ్డి, సుజాత మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అలవాల ఉపేందర్, ప్రజాపతి చెన్నూరు మహేష్, దూగుంట్ల వెంకన్న, యాదగిరి తదితరులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కంటైనర్ లారీ ఢీకొని టూ వీలర్ వానదారుడు మృతి

బయ్యారం, ప్రభాతవార్త, జూన్ 2



.మండలంలోని ఇల్లందుమహబూబాబాద్ ప్రధాన రహదారిపై సత్యనారాయణపురం క్రాస్ రోడ్డు వద్ద కంటైనర్ లారీ ఢీ కొని టు వీలర్ వాహనదారుడు గోగినేని బాబురావు (82) మంగళవారం అక్కడికి అక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం టూ వీలర్ వాహనదారుడు గార్ల మండలం ముల్కనూరు గ్రామానికి చెందిన వారిని సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బైక్ ను ఢీకొని వ్యక్తి మృతికి కారణమైన లారీని ఎస్ఐ ప్రశాంత్ బాబు సీజ్ చేసి స్టేషన్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

నెల్లికుదురు జూన్ 2 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు అధికారులు వివిధ పార్టీల నాయకులు ఘనంగా జరుపుకున్నారు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చందా నరేష్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సింగారపు కుమార్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ రమ్య ఐకెపి కార్యాలయంలో ఏపీఎం నరేంద్ర కుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆదర్శ పాఠశాల లో ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పరిపాటి వెంకటరెడ్డి బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షుడు చందు రాజు యాదవ్ వివిధ గ్రామాలలో సర్పంచులు యదల్ల పూలమ్మ, పులి వెంకన్న, చిర్ర యాకాంతం గౌడ్, వడ్లకొండ రాధ, యాసంసంధ్య, మాదరి ప్రశాంత్, బొల్లికొండ చైతన్య, గొడుగు జ్యోతి, నాయిని పద్మ, గోగుల మమత, కళ్యాణి, బండి శ్రీనివాస్, గుగులోతు అశోక్, సుజాత, హేమలత, జనార్ధన్ జాతీయ జెండా ఎగురవేశారు ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ఉప సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు యువత పాల్గొన్నారు

## సిబ్బందికి శానిటేషన్ కిట్లు పంపిణీ

నెల్లికుదురు జూన్ 2 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు శానిటేషన్ కిట్లు పంపిణీ చేసినట్లు మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామ సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు మంగళవారం ఆయన మాట్లాడుతూ సిబ్బంది గ్రామ పారిశుద్ధం కోసం శ్రమకోర్చి పని చేస్తున్నారని వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వివిధ రకాల సరుకులతో కూడిన శానిటేషన్ కిట్టును వారికి అందజేయడం జరిగిందన్నారు ఉప సర్పంచ్ పిట్టల ఉప్పలయ్య పంచాయతీ కార్యదర్శి ఎర్ర రవి పిఎసిఎస్ డైరెక్టర్ జెల్ల సోమయ్య వార్డు సభ్యులు బొల్లు మురళి, బెజ్జం పెరుమయ్య, పిడుగు అనంత లక్ష్మి ౣ, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు

## చలో హైదరాబాద్ కు తరలి రావాలి

గూడూరు, జూన్ 2, ప్రభాతవార్త

తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 5న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్దెత్తున తరలిరావాలని పలు ఉపాధ్యాయ సంఘాల మండల నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం గూడూరులో ఛలో హైదరాబాద్‌ పోస్టర్లను ఆవిష్కరించారు. పలు విద్యారంగ సమస్యల గురించి హైదరాబాదులోని సుందరయ్య పార్క్ నుండి ఇందిరా పార్క్ వరకు ర్యాలీ, మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్ణయించడం జరిగిందని, రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని, అన్ని పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని, పాఠశాలల మూసివేతను ఆపాలని, జాతీయ విద్యా విధానం 2020 ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయరాదనే డిమాండ్లతో



చలో హైదరాబాద్ నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు గజ్జి మల్లేష్, దోప్ సింగ్, ఆదినారాయణ ,హరి శంకర్ , ఈసాల లక్ష్మయ్య,మంగీలాల్, వీరన్న ,సక్రు ,రమేష్, నరసింహారావు, కళ్యాణి, శరత్ బాబు శ్రీనివాస్ ,సుహాసిని పాల్గొన్నారు.

## గూడూరులో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

గూడూరు, జూన్ 2, ప్రభాతవార్త



గూడూరు మండలంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. గూడూరు గ్రామపంచాయతీ ప్రాంగణంలో సర్పంచ్ వాంకుడోత్ సునీతకొమ్మాలు నాయక్, తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ నాగ భవాని, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ, అటవీ కార్యాలయంలో ఎఫ్ ఆర్ ఓ ప్రసాదరావు, వ్యవసాయ కార్యాలయంలో ఏవో మాలిక్, ఏమ్మార్సీ లో ఎంఈఓ సుజాత జాతీయ జెండాలను ఎగుర వేశారు. అదేవిధంగా గూడూరు లోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో విద్యాసంస్థలలో, మండలంలోని అన్ని గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి మండల కమిటీల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను, పార్టీ జెండాలను ఎగురవేశారు.

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యం

హసన్ పర్తి, మే 2, ప్రభాతవార్త.



కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమని హసన్ పర్తి మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండి రజనీ కుమార్ అన్నాడు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం హసన్ పర్తి మండల కేంద్రంలో జండా ఆవిష్కరణ చేశాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాడి కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం లో ఎంతో మంది అమరవీరుల త్యాగ ఫలితం ఈ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తెలంగాణ రాష్ట్రం లో అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప నాయకుడు కేసీఆర్ ప్రీతి అని గుర్తు చేశాడు . నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ను అ స్తావస్థంగా మార్చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. మళ్లీ కేసిఆర్ రావాలి కేసీఆర్ కావాలని ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుకుంటున్నారని రజనీకుమార్ తెలిపాడు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి, ఎల్లాపూర్, అనంతసాగర్, జయగిరి, తదితర గ్రామాల బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమం, పోరాటాల ఫలితమే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు

కాజీపేట్ మండల్ జూన్02(ప్రభాతవార్త)

కాజీపేట రైల్వే జీఆర్పి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం(తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం) అత్యంత ఘనంగా జరుపుకుంటారు. 2014 జూన్ 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయి, భారతదేశంలో 29వ ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ తెలంగాణ ఉద్యమం, పోరాటాల ఫలితంగా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు. అన్నారు. జి.ఆర్.పి,ఆర్పిఎస్ కాజీపేటలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఐఆర్పి కాజీపేట, నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జి.ఆర్పి రైల్వే పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## ఆర్మీకి ఎంపికైన యువకులకు సన్మానం

గూడూరు, జూన్ 2, ప్రభాతవార్త



మండలంలోని అప్పరాజుపల్లి గ్రామానికి చెందిన గోగు కుమార్ ఇద్దరు కుమారులు ఒకేసారి భారత ఆర్మీ లో ఉద్యోగాలు సాధించగా కుమార్ బాల్య స్నేహితులు మంగళవారం వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గోగు కుమార్,స్వప్న దంపతులను, ఆర్మీకి ఎంపికైన వారి కుమారులు రణధీర్, పూర్ణచందర్ లను 2001 ఎస్ ఎస్ సి బ్యాచ్ మిత్రులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో గుర్రపు యా కాంబ్రం, గడీల నాగరాజు, బొజ్జ కరుణాకర్, గోగుల లక్ష్మణ్, సమ్మయ్య పాల్గొన్నారు.

## చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ ప్రత్యేక తరగతి ఏర్పాటు

ఎంఈవో కున్సోత్ హనుమంతరావు

నడికూడ,జూన్ 02(ప్రభాత వార్త):మండల పరిధిలోని చర్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి పూర్వ ప్రాథమిక విద్యా తరగతులు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం అనుమతులిచ్చింది. ఈ మేరకు ఎంఈవో కున్సోత్ హనుమంతరావు వివరాలను తెలిపారు. చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ ప్రత్యేక తరగతి ఏర్పాటు చేయాలన్నారు. ఆ తరగతి గదిలో చిన్న పిల్లలను ఆకర్షించే విధంగా గోడలపై అక్షరాలు, చిత్రాలు, పక్షులు, జంతువులు చిత్రాలు పెయింటింగ్ వేయించాలన్నారు. ఆట వస్తువులు, ఫర్నిచర్ కొనుగోలు చేయడానికి పాఠశాలకు రూ.1 లక్ష మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రీప్రైమరీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అంద జేయడం,ఒక ఆయా, ఒక ఇన్స్ట్రక్టర్ను ప్రభుత్వం నియమించనున్నట్లు పేర్కొన్నారు. 4 సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈవో తల్లిదండ్రులను కోరారు.



## దుర్గమ్మ తల్లి పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి ప్రభాతవార్త జోన్ 2



రాయపర్తి మండలంలోని భుర్హాన్ పల్లి (నాను) తండా మరియు జాతురు తండా గ్రామాలలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు నిర్వహించిన దుర్గమ్మ తల్లి పండుగ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామ ప్రజలతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. గ్రామాల్లో సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడే ఇలాంటి పండుగలు ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లపై విచారణ

గూడూరు, జూన్ 2, ప్రభాతవార్త



మండలంలోని ఏపూర్ గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం విషయంలో వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఆర్ అండ్ బి అధికారులు మంగళవారం గ్రామంలో విచారణ జరిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి బిల్లుల చెల్లింపు జరగలేదని లబ్ధిదారులు ఇటీవల జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ కు ఫిర్యాదు చేశారు. కాగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి శాఖ ఇఇ రాజు పాండ్యా, డిఇఇ శ్రీకాంత్ మంగళవారం ఏపూరు గ్రామాన్ని సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు సేకరించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులు బానోత్ రామన్న నాయక్, భానోత్ చందా, భూక్యా బిక్కు, ధారావత్ బక్క, భానోత్ శంకర్, వాంకుడోత్ వద్య, ధారావత్ లచ్చు, మాన్‌సింగ్, అనిల్ కుమార్ తదితరులు తమ ఇబ్బందులను అధికారులకు వివరించారు.

## మండల వ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నడికూడ,జూన్ 02(ప్రభత వార్త):

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. నడికూడ మండల వ్యాప్తంగా జరిగిన ప్రధాన వేడుకల్లో మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు, స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో మండల స్థాయి అధికారులు జాతీయ జెండాలు ఎగురవేశారు. వివిధ పార్టీల (కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ తదితర) కార్యాలయాల్లో నాయకులు జెండాను ఆవిష్కరించి, తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. వివిధ గ్రామాల్లో ని గ్రామ పంచాయితీ లో గ్రామ సర్పంచులు జెండా ఆవిష్కరించి అమరవీరులను త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మహిళలు యువత విద్యార్థులతో ఆట పాటలు నిర్వహించి తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పారు

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన దామెర తహశీల్దార్..

దామెర, జూన్ 2: ప్రభాత వార్త

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని దామెర తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. దామెర పోలీస్ సిబ్బంది పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు.

## గాయపడిన స్నేహితుడికి సాయం

గూడూరు, జూన్ 2, ప్రభాతవార్త

మండలంలోని నాయకపల్లి గ్రామానికి చెందిన అప్పల సురేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా అతని పదో తరగతి బాల్య స్నేహితులు మంగళవారం పరామర్శించారు. తమ వంతు సాయంగా రూ. 5 వేలు అందజేశారు. కార్యక్రమంలో బాల్య స్నేహితులు గుర్రపు యాకాంబ్రం, గడీల నాగరాజు, బొజ్జ కరుణాకర్, గోగుల లక్ష్మణ్, ఎరుకల సమ్మయ్య పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటులో సింగరేణీయుల పాత్ర మరువలేనిది

**అన్ని రంగాల్లో దూసుకుపోతున్న సింగరేణి**

**సింగరేణిలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు**

**భూపాలపల్లి, జూన్02, ప్రభాతవార్త**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో సింగరేణీయుల పాత్ర మరువలేనిదని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని అంబేద్కర్, జయశంకర్ సెంటర్‌ల వద్ద తెలంగాణ పితామహుడు ప్రొఫెసర్



జయశంకర్, భారతరత్న బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్‌పి సంకీర్త్‌లతో కలిసి పూలమాల వేసిన అనంతరం తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ సాంప్రదాయంగా బతుకమ్మ, బోనాలు, పీరీలు, పోతరాజుల వేశాలతో అంబేద్కర్ సెంటర్ వద్ద సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి జీఎం కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ 12 ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని జీఎం కార్యాలయం ఆవరణలో జనరల్ మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డి జాతీయ పతాకంను ఆవిష్కరించిన అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జీఎం సింగరేణి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. మన వనరులు, మన ఉద్యోగాలు, మన సంపద మనకే దక్కాలని తెలంగాణ ప్రజల జీవన ప్రమాణ స్థాయి పెరగాలనే లక్ష్యంతో ఎన్నో సుదీర్ఘ పోరాటలు, ఉద్యమాలు, అమరుల త్యాగాల ఫలితంగా ఆవిర్భవించిన మన తెలంగాణ రాష్ట్రం 12 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ దశాబ్ది ఉత్సవాలను ఎంతో ఘనంగా జరుపు కుంటున్నామన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రభుత్వం సంస్థపై ఉంచిన బాధ్యతలను నిర్వహించటంలో, యాజమాన్యంకు సహకరించటంలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదని అన్నారు. ప్రణాళికబద్దంగా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ ప్రతి ఏటా ఆశించిన ఫలితాలను సాధిస్తూ తెలంగాణ అభివృద్దికి పునరంకితమవుతూ బొగ్గుతో పాటు థర్మల్, సౌర విద్యుత్ ఉత్పత్తిలో గణనీయమైన అభివృద్దిని సాధిస్తూ దేశంలోని ఇతర ప్రభుత్వరంగ సంస్థలకు మార్గదర్శకంగా నిలుస్తూ ముందుకు పోతున్నామన్నారు. ఎన్నో కిష్టమైన పరిస్థితులు వచ్చిన అవిరళ కృషితో సమిష్టి కృషితో లక్ష్యాలను సాధిస్తూ ముందుకు సాగటం శుభపరిణామన్నారు. బొగ్గు, థర్మల్, సౌర విద్యుత్ రంగంలో విజయపథంలో దూసుకుపోవటంతో పాటు విద్యుత్ పొదుపు చర్యల్లో భాగంగా సోలార్ విద్యుత్ ప్లాంట్లను సమర్ధవంతంగా పనిచేస్తూ ఏడాదికి చెల్లించే విద్యుత్ బిల్లులో దాదాపు సగానికి పైగా ఆదా చేయటం జరుగుతుందన్నారు. గత ఆర్థిక సంవత్సరం థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా 8308 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను రాష్ట్ర అవసరాలకు సరఫరా చేసి 450 కోట్ల లాభాలను ఆర్జించటం విశేషమన్నారు. ఈ ప్లాంట్ అందిస్తున్న లాభాలను దృష్టిలో ఉంచుకొని 800 మెగా వాట్ల ఆల్ట్రా సూపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్‌ను నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. 2026 నాటికి 450 మెగావాట్ల సోలార్ ఎనర్జీ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. మల్టీ డిపార్ట్‌మెంట్ టీం వివిధ గనులు, డిపార్ట్‌మెంట్లను సందర్శించి ఉత్పత్తి ఉత్పాదకతతో పాటు పని స్థలాల్లో తీసుకోవాల్సిన రక్షణ చర్యలు, పని గంటలు, యంత్ర సామర్థ్యంను పూర్తిగా వినియోగించుకోనుటకు సమావేశాలను నిర్వహిస్తున్నామన్నారు. భూపాలపల్లి ఏరియా గనులలో వివిధ సమస్యల వలన ఆశించిన మేరకు ఉత్పత్తి చేయలేక పోతున్నామని, ప్రధానంగా మెడికల్ ఇన్‌వాలీడేషన్ ద్వారా నైపుణ్యం కలిగిన ఉద్యోగులు పదవి విరమణ చేయటం, గైర్హాజర్ శాతం ఎక్కువగా ఉండటం వలన ఉత్పత్తి తగ్గుముఖం ఉందన్నారు. భూపాలపల్లి ఏరియాలో ఇప్పటి వరకు రవాణా లక్ష్యం 4.25 లక్షల టన్నులు కాగా 5.30 లక్షల టన్నులు సాధించి 125 శాతం నమోదు చేశామన్నారు. సింగరేణి వ్యాప్తంగా 93.82 లక్షల టన్నులు కాగా ఇప్పటి వరకు 75.33 లక్షల టన్నులు సాధించి 80శాతం నమోదు చేయటం జరిగిందన్నారు. ఇటీవలే ఉప్పల్ రైల్వే స్టేషన్ నుండి బొగ్గు రవాణా ఇతర ప్రాంతాలకు చేర వేయటం జరుగుతుందన్నారు. భూపాలపల్లి ఏరియాలో ఇప్పటి వరకు 1569 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేయటం జరిగిందని వెల్లడించారు. గనులలో ప్రమాదాల నివారణకు రక్షణ సూత్రాలను తప్పని సరిగా పాటించాలని అవగాహన కార్యక్రమాలను చేపట్టమని, రోడ్డు ప్రమాదాల నివారణకు తప్పని సరిగా హెల్మెట్ వాడాలని నిర్ణయించామన్నారు. సింగరేణి సేవా సమితి ద్వారా ప్రతి ఏటా నిధులను కేటాయించి సింగరేణి కుటుంబాలతో పాటు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతి యువకులకు పలు వృత్తి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. కాగా ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు సునిత రాజేశ్వర్‌రెడ్డి, ఎస్ఓటుజిఎం కవీంద్ర, సీఎంఓఏఐ భూపాలపల్లి శాఖ అధ్యక్షులు నజీర్, అధికారులు జోతి, రవికుమార్, బిక్షమయ్య, డి



శ్యాంసుందర్, రాజారావు, రాజేశ్వర్, మాటూరి రవీందర్, తిరుపతి, ఎస్ శ్యాంసుందర్, క్రాంతికుమార్, శ్రావన్‌కుమార్ గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు శ్రీనివాస్, బి మదుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ స్టేడియంలో సంబరాల కోలాహలం :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకొని సింగరేణి యాజమాన్యం పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో మంగళవారం సాయంత్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా భూపాలపల్లి ఏరియా నుండి ఉత్తమ ఉద్యోగి ఎంపికైన కేటికే 1వ గనిలో పనిచేస్తున్న ఎస్‌డిఎల్ ఆపరేటర్ లకావత్ శంకర్ కుటుంబాన్ని ఘనంగా సన్మానించటం జరిగింది. అదే విధంగా బెస్ట్ సేవా, బెస్ట్ స్టూడెంట్ అవార్డులను ప్రధానం చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# మానుకోటలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**-అమరవీరుల స్థూపానికి నివాళులు**

**-కలెక్టరేట్‌లో జాతీయ పతాకావిష్కరణ**

**-ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్**

**మహబూబాబాద్ ప్రతినిధి,(ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ మానుకోట ఎమ్మెల్యే మురళినాయక్, కలెక్టర్ స్నేహశబరీష్, ఎస్పీ డాక్టర్ శబరీష్, డిఎఫ్ఓ విశాల్ బత్తులతో కలిసి స్థానిక కోర్టు సెంటర్‌లో తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి రెండవ దశ ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రపంచస్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ రైజింగ్-2047 విజన్‌తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఏప్రిల్ 2 నుండి జూన్ 12వరకు గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు క్షేత్రస్థాయిలో వివిధ శాఖలకు సంబంధించి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 10,651ఇందిరమ్మ ఇళ్ల కేటాయించడం జరిగిందని, ఇందులో 1100ఇళ్ల ట్రైబల్ ఏరియాలకు కేటాయించినట్లు తెలిపారు. అందులో 8,923 ఇళ్ల వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని, 2576ఇళ్ల నిర్మాణం పూర్తి అయిందని, 1641గృహాలు పూర్తి చేయుటకు లక్ష్యాన్ని కేటాయించగా 100శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు లబ్ధిదారులకు 221కోట్ల రూపాయలు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అలాగే క్షేత్రస్థాయిలో భూ సమస్యలను పరిష్కరించేందుకు 100మంది లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి ముఖ్యమంత్రిచే నియామక పత్రాలు అందజేసి నియమించడం జరిగిందన్నారు. వైద్యశాఖ ద్వారా జిల్లాలో 20ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 173హెల్త్ సబ్‌సెంటర్లు, ఒక పట్టణ ఆరోగ్య కేంద్రం, బస్తీ దవాఖాన, రెండు కమ్యూనిటి సెంటర్లు, ఒక టీచింగ్ ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల ద్వారా ఆరోగ్య సేవలు ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా జిల్లాలో 93శాతం మ్యాపింగ్ చేసి రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలిచిందన్నారు. జనగణలో భాగంగా జిల్లాలోని 1లక్ష 95వేల గృహాలను 1678సిబ్బంది చేత అన్ని గృహాల వివరాలను సేకరించడం కొనసాగుతుందన్నారు. భూభారతి పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు 33292 ధరఖాస్తులు స్వీకరించగా వీటిలో 30559ధరఖాస్తులు త్వరగతిన పరిష్కరించడం జరిగిందన్నారు. 2025-26సంవత్సరంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 3223మంది లబ్దిదారులకు 92.63కోట్లు లబ్దిదారులకు అందజేయడం జరిగిందన్నారు. రైతుభరోసా పథకం ద్వారా యాసంగి సీజన్‌కు 2,15,752మంది రైతులకు 177కోట్లు వారి ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. రైతుభీమా ద్వారా 1,46,052మంది రైతులు నమోదు చేసుకోగా 406చనిపోయిన రైతుల నామిని ఖాతాల్లో 20కోట్లు జమచేయడం జరిగిందన్నారు. రేషన్‌కార్డు లేని కుటుంబాలకు 558చౌకధరల దుకాణాల ద్వారా 2లక్షల 61వేల ఆహార భద్రత కార్డు దారులకు, 16,813అంత్యోదయ కార్డుదారులకు 5245టన్నుల బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 34623కొత్త కార్డులు, 42,746సభ్యుల అడిషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం ద్వారా గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి విక్రయించే వారు, రవాణాదారులు, వినియోగదారులపై నిరంతరం నిఘా కొనసాగుతుందన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో అగ్రస్థానంలో నిలిచే విధంగా క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ అనిల్‌కుమార్, ఇంచార్జ్ అదనపు కలెక్టర్, జెడ్పిసీఈవో పురుషోత్తం, ఆర్డీవో కృష్ణవేణి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు జ్యోతి, జిల్లా రెవెన్యూ అధికారి నాగలక్ష్మి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## గూడూరులో పంట అవశేషాల దహనంపై ఏఈఓ ప్రశాంత్ అవగాహన



కమలాపూర్‌మలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో నేడు ఏఈఓ ప్రశాంత్ ఆధ్వర్యంలో పంట అవశేషాలు కాల్చవద్దని అవగాహన సదస్సు జరిగింది. గడ్డి, కాడలను తగులబెడితే నేలలోని పోషకాలు, వానపాములు, మిత్ర సూక్ష్మజీవులు నశించి భూమి సారం దెబ్బతింటుందని ఆయన వివరించారు. దీనివల్ల గాలి కలుషితమై ఆస్తమా, కంటి సమస్యలు వస్తాయని, కొన్నిసార్లు మంటలు వ్యాపించి ప్రమాదాలు జరుగుతున్నాయని హెచ్చరించారు. బదులుగా అవశేషాలను రోటావేటర్‌తో దున్ని సేంద్రియ ఎరువుగా మార్చుకోవాలని, కంపోస్టు చేసుకోవాలని సూచించారు. మల్చర్, హ్యాపీ సీడర్‌లపై ప్రభుత్వ సబ్సిడీ ఉందని తెలిపారు. గూడూరు యువత స్పందిస్తూ ఇక తమ పొలాల్లో గడ్డి కాల్చబోమని, గ్రామంలో రైతులకు అవగాహన కల్పిస్తామని మాట ఇచ్చారు. "నేలను కాల్చొద్దు, భవిష్యత్తును కాపాడదాం" అనే నినాదంతో కార్యక్రమం ముగించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామంలోని యువత తదితరులు పాల్గొన్నారు.

## బట్టుపల్లిలో తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

కాజీపేట్ మండల్ జూన్02(ప్రభాతవార్త)

వర్ధన్నపేట నియోజకవర్గం లోని కాజీపేట మండలం 44వ డివిజన్



నగరం బట్టుపల్లిలో తెలంగాణ ఆవిర్బవ దినోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ పరిధిలో 44వ డివిజన్ అధ్యక్షుడు కాంటెస్ట్, కార్పొరేటర్, రాజారపు.స్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 2వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఘనంగా జరుపుకుంటారు. సుదీర్ఘ పోరాటాలు, ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా 2014 జూన్ 2న తెలంగాణ భారతదేశంలో ప్రత్యేక రాష్ట్రంగా అవతరించింది అన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు నగర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి పోలేపాక.వెంకటస్వామి, కాజీపేట మండల అధ్యక్షురాలు నీలం.రజిని,వేణు యాదవ్,బట్టుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు,జక్కుల. సదానందం,డివిజన్ అధ్యక్షురాలు కాయిత.కవిత ఇందిరమ్మ కాలనీ అధ్యక్షులు సిలువేరు.కరుణాకర్ కొత్తపెల్లి మహిళా అధ్యక్షురాలు పోలె పాక పుష్ప సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగపురి యుగేందర్ కాయిత శ్రీనివాస్ నాగపురిశ్రీకాంత్ వర్ధన్నపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వల్ల దయాకర్ చీమల గణేష్ నాగపూర్ బిక్షపతి పడాల మొగిలి జక్కుల నవీన్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల జూన్ 2 (ప్రభాత వార్త )

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మంగళవారం పరకాల పట్టణంలోని రాజుపేట లో నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,ఈ పాఠశాల ద్వారా స్థానిక విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు.నిర్మాణ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా,సమయానికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మేమే చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, చైర్మన్లు, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి వాహెద్ నగర్ ఉర్సు ఉత్సవాలు

(పరకాల ప్రభాత వార్త )



శాయంపేట మండలంలోని గోవిందాపూర్ గ్రామ శివారులో గల వాహెద్ నగర్ లో వెలసిన హజ్రత్ సూఫీ మహ్మద్ ఖాజా మొయినొద్దీన్ అల్మారుఫ్ అజ్మేరి షుత్తారివుల్ ఖాద్రి రహ్మతుల్లా ఆలై దర్గా ఉత్సవాలు ఈ నెల 3 నుంచి ప్రారంభమవుతాయని దర్గా షరీఫ్ నిర్వహణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సూఫి మహ్మద్ గౌసొద్దీన్ ఖాద్రి, సూఫి మహ్మద్ రియాజోద్దీన్ ఖాద్రిలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాందారిపేట గుట్టలుగా పేరొందిన ఈ ప్రాంతంలో సద్గురు సందల్ రోజునే ఐక్యమైన ఆయన వాహెద్ నగర్ లో వెలువడం విశేషం. గత 60 సంవత్సరాల క్రితం సద్గురు హజ్రత్ సూఫి వాహెద్ అలీషా షుత్తారి సూఫీ మత ప్రచార గురువుగా ఆయన ఎన్నో ప్రాంతాలను పర్యటించి తమ శిష్యుల బాధలను, కష్టాలను దూరం చేశారని ప్రతీతి. ఈ నేపథ్యంలో ఇస్లాం మత ప్రకారంగా ఈ నెల 3 నుంచి 5 వరకు ఉర్సు ఉత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 3న గుసుల్ షరీఫ్ (పవిత్ర దర్గా స్నానం) అదే రోజు రాత్రి ఫఖీరుల విన్యాసాలు, ఖవ్వాలీతో సందల్ (గంధం) కార్యక్రమం అత్యంత వైభవంగా పూర్తవుతుందని చెప్పారు. కాగా నిర్మల్ నుంచి చేరుకున్న ఆ గంధం దర్గా షరీఫ్ లో ప్రార్థనల అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని దర్గా పీఠాధిపతి మమ్మద్ ఖాజా ఫరీదొద్దీన్ ఖాద్రి చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ లో గంధం షరీఫ్ పూర్తికాగానే తెల్లవారి వాహెద్ నగర్ లో గంధం ఉత్సవాలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలలో వివిధ దర్గాల మత పెద్దలు, పీఠాధిపతులు హాజరవుతారన్నారు. ఈ దర్గా ఉత్సవాల నేపథ్యంలో శోభాయమానంగా ఉండే ప్రకృతి ఒడిలో పచ్చని జెండా రెపరెపలాడుతుండడం చూపరులకు ఆహ్లాదకరంగా ఉంటుందని, చల్లని వాతావరణంలో సేద తీరిన వారికి చేరువైన కష్టాలు దూరమవుతాయని ఈ ప్రాంత ప్రజలు విశ్వసిస్తారు. ఈ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు హాజరుకావడం ఆనవాయితీగా వస్తోంది.

## పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో ఎంతో అభివృద్ధి సాధించాం



పరకాల జూన్ 2 (ప్రభాత వార్త )

పోరాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రంలో పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని పరకాల పురపాలక సంఘం ఒకటవ వార్డు కౌన్సిలర్ దుబాసి వెంకటస్వామి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో ఉద్యమాలు చేశారని ఉద్యమాల ఫలితంగానే స్వరాష్ట్రం సాధించామనిగుర్తుచేశారు. మంగళవారం పట్టణంలోని పాత ఏటీఎం సెంటర్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ.. అమరుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో కృషి చేశారనిఅన్నారు.పదేళ్లలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నేతృత్వంలో పరకాల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిచేసిచూపించారని అన్నారు.. అనంతరం సీనియర్ నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజల సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. రెండేళ్లు ప్రతిపక్ష పాత్రలో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించాలనిఅన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అవినీతి అక్రమాలు రోజురోజుకు పెరిగిపోతున్న అన్నారు. రెండేళ్లు కష్టపడి పని చేస్తే మళ్లీ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు దుంపేటి నాగరాజు, నక్క చిరంజీవి, పంచగిరి శ్రీనివాస్, పాడి భగవాన్ రెడ్డి, మహమ్మద్ బియబాని, పట్టణ మహిళ మాజీ అధ్యక్షురాలు గంట కళావతి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పరకాల జూన్ 2 (ప్రభాత వార్త )

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణంలోని బిజెపి కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ ఆవిర్భావ స్ఫూర్తిని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ పార్టీ చేస్తున్న కృషిని వివరించారు. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ...రాష్ట్రం సాధించుకున్నామే కానీ తెలంగాణ ఆశయాలను, లక్ష్యాలను మాత్రం చేరుకోలేకపోయమన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో, కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనలో రాష్ట్రం మరింత దిగజారిందన్నారు. అమరవీరుల త్యాగాలతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ తన కుటుంబాన్ని బాగుచేసుకున్నాడే గానీ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలుజేసిండని తెలిపారు . 1400 మంది తెలంగాణ బిడ్డలు బలిదానం చేసుకుంటే గానీ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందుకు రాలేదని పేర్కొన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ పాలనను చూసి జనం అసహ్యించుకుంటున్నారని అన్నారు . తెలంగాణ బాగుపడాలంటే కేంద్ర నిధులు ఎంతో అవసరం. ఖివికసిత్ భారత్ఖిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు భారీగా నిధులు కేటాయిస్తోందని,కానీ ఆ నిధులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవట్లేదన్నారు.మోసం చేసిన హస్తానికి, ద్రోహం చేసిన కారుకి కాలం చెల్లిందని తెలిపారు. ఈ కార్క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతిలాల్, కౌన్సిలర్లు కుక్కల విజయ్ కుమార్,ఆకుల లావణ్య శ్రీధర్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల, రాజేందర్ రెడ్డి, జిల్లా నాయకులు దగ్గు విజేందర్ రావు, ఎర్ర రామన్న, మార్త రాజభద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం,దంచనాల సత్యనారాయణ మహిళ నాయకురాలు వేముల సదా రాణి, వెలిశెట్టి శారద,మెంతుల సురేష్, కానుగుల గోపినాథ్, ఆకుల రాంబాబు, వేములఆంజనేయులు, దుబాసి కృష్ణ ప్రసాద్, దంచనాదుల కిరణ్, బూత్ అధ్యక్షులు ఉడుత చిరంజీవి, ఏకు కృష్ణ, పిట్ట కిషోర్, ముత్యాల దేవేందర్, కాగితపు చంద్రమోహన్, సారంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## నిన్నటి త్యాగాలను స్మరిస్తు..రేపటి లక్ష్యాన్ని చేరుకుందాం

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల జూన్ 2 (ప్రభాత వార్త )

గత త్యాగాలను స్మరించుకుంటూ భవిష్యత్ అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పరకాల నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం పట్టణంలోని అమరధామమం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోరాటాలు, త్యాగాలు, ఉద్యమాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని అన్నారు.స్వరాష్ట్రంలో ప్రజలు గర్వంగా జీవిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడంతో పాటు పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి జరుగుతోందని వివరించారు.తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఉద్యమకారుల త్యాగాలు, సేవలను గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందన్నారు.తొలి ఏడాదిలోనే 65 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని హర్షం వ్యక్తం చేశారు. రాజీవ్ యువ వికాస్ ద్వారా 5 లక్షల యువతకు ఆర్థిక సాయం, మహిళా సాధికారత దిశగా మహాలక్ష్మి పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సబ్సిడీ, రైతు రుణమాఫీ, రూ.500 వరి బోనస్, సన్న బియ్యం వంటి పథకాలు తీసుకొచ్చినట్లు గుర్తుకు చేశారు.పరకాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

భూపాలపల్లి, జూన్02, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటు పడాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ కోరారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈనెల ప్రపంచ పర్యావరణ దినోత్సవాలను పురస్కరించుకొని గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ సత్యనారాయణ, ఏఎంఒ విజయపాల్‌రెడ్డి, సీఎంఒ రమేష్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌జీఓ ఆధ్వర్యంలో పతాకావిష్కరణ

భూపాలపల్లి, జూన్02, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని టిఎన్‌జీవో భవనంలో జిల్లా అధ్యక్షులు, జేఏసి చైర్మన్ బూరుగు రవి జాతీయ పతాకంను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దశరధరామారావు, అసోసియేట్ ప్రసిడెంట్ సురేందర్‌రెడ్డి, వైస్ ప్రసిడెంట్ శ్రీదేవి, జాయింట్ సెక్రటరీ భార్గవ్, నాయకులు విజయ, మల్లయ్య, ప్రశాంత్, సుకుమార్, ప్రవీణ్‌కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

మహబూబాబాద్ టౌన్, జూన్2, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగం, పోరాటం, ఆత్మగౌరవం కలసిన నేల తెలంగాణ అని, మన సాంప్రదాయాలు, సంస్కృతి, భాష మన ప్రజల ఆత్మవిశ్వాసం ఇవన్నీ తెలంగాణకు ప్రత్యేకమైన గౌరవాన్ని తీసుకొచ్చాయని దేశ ప్రగతిలో తెలంగాణ మరింత ముందుకు సాగాలని ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. వెంకటనారాయణ, పిట్టల రాము, కొండపల్లి రామచంద్రమ్మ, కల్ల వెంకన్న, బాలునాయక్, రాంమూర్తి, రమేష్, మంతాజ్, రాంజీనాయక్‌లు పాల్గొన్నారు.

## బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారిగా రవి కిరణ్ బాధ్యతలు.

బయ్యారం, ప్రభాతవార్త, జూన్ 2.



బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారిగా పుప్పాల రవి కిరణ్ బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ఇక్కడ పనిచేసిన సువర్చల ములకలపల్లి ఫారెస్ట్ రేంజ్ కు బదిలీపై వెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి మాట్లాడుతూ గతంలో నర్సంపేట ఫారెస్ట్ రేంజ్ అధికారిగా పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. అటవీ, వన్య వన్యప్రాణుల సంరక్షణ కొరకు ప్రత్యేక చర్యలను తీసుకోనున్నట్లు తెలిపారు. ఎవరైనా వన్యప్రాణులు వేటాడితే చర్యలు తీసుకుంటామని, వన్య ప్రాణులను వేటాడే వారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారాన్ని గోప్యంగా ఉంచి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. పోడు వ్యవసాయం అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేయనున్నట్లు తెలిపారు.

## జిల్లా కోర్టులో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

మహబూబాబాద్ టౌన్, జూన్2, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కోర్టులో జడ్జి సునిత జెండా ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అనేది విద్యార్థుల బలిదానాలు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, అన్ని సంఘాల జేఏసీ నాయకులు కలిసికట్టుగా సాధించినవన్నారు. రాష్ట్రంలో నిదులు, నియామకాల కోసం పోరాడి సాధించిన ఈ రాష్ట్రం గత పాలకుల చేతిలో గణనీయంగా అభివృద్ధి సాధించిన విషయం చూస్తేనే తెలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో నిలుస్తుందంటే గత పాలకులు చేసిన అభివృద్ధిని, జిల్లాలో జిల్లా కార్యాలయాలు, యూనివర్సిటీ కాలేజీలు, రోడ్లు భవనాలు, జిల్లా కోర్టుకు 9ఎకరాల భూమి కేటాయించడం జిల్లా చాలా అభివృద్ధి జరిగిందన్నారు. న్యాయవాదులు, కోర్టు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

గార్ల, జూన్2, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని 20గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు, పాలకమండలి సభ్యులు, కార్యదర్శులు, సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచిపెట్టి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రక్షకభట నిలయంలో ఎస్సై బి.సాయికుమార్ జెండాను ఆవిష్కరించారు. మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బానోత్ పార్వతి హథిరాంనాయక్ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. సొసైటి కార్యాలయంలో చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దారు శారధ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మంగమ్మ, పిహెచ్‌సిలో, వెటర్నరి ఆసుపత్రిలో వైద్యాధికారులు, ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, కళాశాలలో ప్రిన్సిపల్స్, ప్రైవేట్ పాఠశాలలో సంబంధిత ప్రిన్సిపల్స్ జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాటాలు చేసిన అమరవీరుల త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల ప్రముఖులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

## కోయగూడెంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

బయ్యారం, జూన్2, ప్రభాతవార్త:



బయ్యారం మండలం కోయగూడెం పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని సర్పంచ్ లింగానాయక్ జెండా ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అమరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షలు ఉద్యమస్ఫూర్తితో ఆవిర్భవించిన రాష్ట్రం మరింత అభివృద్ధిలో దూసుకెళ్లాలని గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ నిర్మాణంలో మనమంతా భాగస్వామ్యం కావాలన్నారు. దశాబ్దాల కల సాకారమైందని, దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిదని దీని వెనుక ఎందరో మహామహుల పోరాటం, శ్రీకాంతచారి లాంటి యువకుల ప్రాణత్యాగం ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాంబాబు, సెక్రటరీ భూక్య వెంకటేష్, వార్డు సభ్యులు వీరునాయక్, మంగిలాల్, ఎర్రమ్మ, అరుణ, భాజ్య, మాజీ సర్పంచ్ కాంతారావు, వెంకటేశ్వర్లు, రాణి, ఇస్మాయిల్, అంగన్వాడి టీచర్‌లు, ఆశా వర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం సొసైటీలో తెలంగాణ తల్లికి అవమానం

### జయశంకర్ ఫోటోతో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

బయ్యారం, ప్రభాతవార్త, జూన్ 2.



బయ్యారం మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ప్రభుత్వ కార్యాలయాలలో ప్రధాన పార్టీ నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా అధికారిక ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం..తెలంగాణ తల్లి విగ్రహానికి, లేదా ఫొటోకి పూలమాలలు వేసి దండలు వేయాలి. తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా భావించే తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. కానీబయ్యారం సొసైటీ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం లేకుండానే జయశంకర్ ఫోటోతో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సొసైటీ సీఈవో సురేందర్ నిర్వహించడంపై, వేడుకలకు హాజరైన పలువురు పలు రకాలుగా చర్చించుకున్నారు. దీనిపై సొసైటీ చైర్మన్, సిబ్బంది, పలువురు డైరెక్టర్లు, రైతులు సొసైటీ సిఈవో పై ఆగ్రహం వ్యక్తం చేశారు..

## ఘనంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ వేడుకలు

కాటారం, జూన్ 2, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహింమంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రవీందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అన్ని రంగాలలో సాధించిన ప్రగతిని కొనియాడుతూ, ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ప్రతి తెలంగాణ పౌరునికి గర్వకారణమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రతి సంవత్సరం జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటుందన్నారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జెడ్పి కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

భూపాలపల్లి టౌన్, జూన్ 02, ప్రభాతవార్త:

జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పి ప్రత్యేక అధికారి మరియు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ మరియు ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అమరవీరుల త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ, జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా అభివృద్ధికి పరిపాలనా యంత్రాంగం సమగ్రంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

## కలెక్టరేట్ లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

భూపాలపల్లి టౌన్,జూన్ 02, ప్రభాతవార్త:



ప్రజలు ఇచ్చిన శక్తి, సామర్థ్యాలతో ప్రజా ప్రభుత్వం సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం వైపు.. విధ్వంసం నుండి వికాసం వైపు తీసుకెళ్తున్నామని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ముందుగా జిల్లా కేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద అమరవీరులకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయానికి విచ్చేసిన విప్ యెన్నం శ్రీనివాస రెడ్డికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సంకీర్త్ పుష్పగుచ్చాలు అందచేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పాలనలో పారదర్శకత, ప్రజలకు జవాబుదారితనం ప్రజాస్వామిక వాతావరణం నెలకొల్పి పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన అందిస్తున్నట్లు తెలిపారు.స్వరాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరుల స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం ప్రగతి వైపు పయనం సాగిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని తెలిపారు. ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి సాధనకు విజన్ 2047తో ముదుకెళ్తున్నామన్నారు. ఈ లక్ష్యసాధనకు బలమైన పునాదులు వేసేందుకు గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని వివరించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సంకీర్త్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఎఎస్పీ నరేష్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, గ్రంథాలయ చైర్మన్ రాజబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ , వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులు, సాంస్కృతిక సారథి కళాకారులతో ఫోటోలు దిగారు. తదుపరి హై టి కార్యక్రమంలో పాల్గొన్నారు..

## ఇసుక రవాణాలో నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు

ఎస్సై సతీష్.

చిట్యాల, జూన్ 2 ప్రభాతవార్త:

ఇసుక రవాణాలో నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై పోచంపల్లి సతీష్, తహసిల్దార్ వసంతరావు లు హెచ్చరించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఇసుక తరలింపు లపై కొత్త నిబంధనలను రూపొందించి, ధరలను ప్రకటించారు. మండల పరిధిలోని చలి, మూరంచ వాగుల నుండి ఇసుక రవాణా చేసే వ్యాపారస్తులు, వాహనదారులకు జిల్లా యంత్రాంగం కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వాహనదారులు తప్పకుండా ట్రాక్టర్లను తాసిల్దార్ కార్యాలయంలో ఇంజన్, ర్యాలీ నంబర్లను నమోదు చేసుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలతో పాటు ఇన్సూరెన్స్ చేసుకోవాలని తెలిపారు. పాత ఇందిరమ్మ కూపన్ల స్థానంలో తాసిల్దార్ ఆఫీస్ నుండి అనుమతులు పొందాలని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న ట్రాక్టర్లకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఇసుక రవాణా జిల్లా పరిధిలో మాత్రమే జరగాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ స్థలము దినాల్లో ఇసుక రవాణాని పూర్తిగా నిషేధించడం జరుగుతుందని తెలిపారు. దంపులు చేస్తే సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఉదయం 6:00 నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే రవాణా చేయాలని తెలిపారు. గోరీ కొత్తపల్లి మండల గ్రామాలకు రూ 4 వేలు, రేగొండ ,భూపాలపల్లి, ఘనపూర్ మండలాలకు రూ 3500,లు, చిట్యాల మండలానికి రూ 2200 లు, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాలకు రూ 2000 వేలు గా ప్రభుత్వం ధరలు ప్రకటించినట్లు పేర్కొన్నారు. నిర్ణయించిన ధరణి మించి అధికంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏ ఎం వి ఐ తహిమా సుల్తానా, ఎంపీడీవో జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో తెలంగాణ అవతరణ దినోత్సవం..!

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 2 ప్రభాతవార్త :



హన్మకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మంగళవారం 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరిజ్యోతి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రసాధనకోసం అనేక మంది విద్యార్థులు, యువత, ప్రజాసంఘాలు, ఉద్యమకారులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమన్నారు. ప్రజలఆకాంక్షల ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతీఒక్కరూ తమవంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు సమిష్టిగా కృషిచేసి కళాశాల ప్రతిష్ఠను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రెహమాన్, పౌర సంబంధాల అధికారి డాక్టర్ ఆర్.ఆదిరెడ్డి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయం అన్నిరంగాల్లో ముందుకు సాగుతోంది

-కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 2 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయం అకాడమిక్, పరిపాలనా రంగాల్లో గణనీయమైన పురోగతి సాధిస్తూ ముందుకు సాగుతోందని వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించిన వైస్ ఛాన్సలర్, విశ్వవిద్యాలయంలో విద్యార్థుల సంక్షేమం, మౌళికవసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవాల నేపథ్యంలో విస్తృతస్థాయిలో మౌళికవసతుల కల్పనకు ప్రతిపా దనలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. అనంతరం విద్యావారోత్సవాల సందర్భంగా జాతీయస్థాయి అర్హత పరీక్షల్లో విజయాలు సాధించిన చివరిసంవత్సరం, చివరిసెమిస్టర్ విద్యార్థులకు ఆయన ప్రశంసాపత్రాలు అందజేశారు. పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్‌లాల్, డాక్టర్ బి.రమ, డాక్టర్ ఎన్.సుదర్శన్, ఎం.బాలు చౌహాన్, కె.అనితరెడ్డి, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల అలయ్ బలయ్

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 2 ప్రభాతవార్త :

తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమకారుల సమావేశంలో తెలంగాణ తెలుగు అకాడమీ చైర్మన్ కేయూ రిటైర్డ్ ఆచార్యులు ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తొలిదశ మలిదశ ఉద్యమకారులు ఘనంగా మంగళవారం హైదరాబాదులోని సుందరయ్య భవన్లో సన్మానించారు. బండారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఎంపీ ఈటెల రాజేందర్, బైరి విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, సిహెచ్ విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, పాశం యాదగిరి పలు ఉద్యమకారులు అలాయ్ బలాయ్ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై తాముచేసిన పోరాటాలను గుర్తు తెచ్చుకొని పలువురు కవులు గాయకులు మేధావులు నాడు చేసిన పోరాట ఫలితమే తెలంగాణ ఏర్పాటు జరిగిందని తెలంగాణ అభివృద్ధికి అందరం కలిసి ముందుకు సాగాలని వారు అన్నారు.



## గణితశాస్త్ర విభాగ నూతనఅధిపతిగా డాక్టర్ బి.ఎస్.ఎల్.సౌజన్య

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 2 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగ నూతన అధిపతిగా డాక్టర్ బి.ఎస్.ఎల్.సౌజన్య నియామకం కాకతీయ విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగ నూతన అధిపతిగా డా. బి.ఎస్.ఎల్. సౌజన్యను రెండేళ్ల కాలపరిమితికి నియమిస్తూ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ సౌజన్య 2013 సంవత్సరంలో కాకతీయ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. ఆమె పర్యవేక్షణలో ఇద్దరు పరిశోధకులు పీహెచ్‌డీ పట్టాలు పొందగా, 15కుపైగా జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధన పత్రాలను సమర్పించారు. అలాగే 29కు పైగా పరిశోధన వ్యాసాలు అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. విశ్వవిద్యాలయంలో డా.సౌజన్య వివిధ కీలక పరిపాలనా బాధ్యతలను నిర్వహించారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పరీక్షల నియంత్రణ అధికారిణిగా, విశ్వవిద్యాలయ అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణిగా, విశ్వవిద్యాలయ మహిళా పి.జి. కళాశాల ప్రిన్సిపాల్‌గా, గణితశాస్త్ర విభాగ పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షురాలిగా సేవలందించారు. ప్రస్తుతం గణితశాస్త్ర విభాగాధిపతిగా ఉన్న డాక్టర్ ఆర్.భారవిశర్మ పదవీకాలం పూర్తికావడంతో ఏర్పడిన ఖాళీలో డా.సౌజన్య బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ సౌజన్యను అభినందిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## సేవలందించిన ఉద్యోగులను అభినందించిన సర్పంచ్ అంబాల రాజబాబు

మహముత్తారం, జూన్ 2, ప్రభాతవా



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలో నిరంతరం సేవలందిస్తున్న పంచాయతీ సిబ్బందిని (సఫాయి కర్మచారులు, ఇతర సిబ్బందిని) గ్రామ పంచాయతీ పాలకవర్గం శాలువాలతో ఘనంగా సన్మానించి, మిఠాయిలు పంపిణీ చేసింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి అంబాల రాజబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటాలను గుర్తుచేసుకున్నారు. గ్రామాభివృద్ధిలో రాత్రింబగళ్లు కష్టపడుతున్న పంచాయతీ సిబ్బంది సేవలు అమూల్యమైనవని కొనియాడారు. వారి శ్రమ వల్లే గ్రామం పరిశుభ్రంగా, ప్రగతి పథంలో దూసుకుపోతోందని అభినందించారు.ఈ సన్మాన మహోత్సవంలో ఉప సర్పంచ్ ఉల్లాల కాంత, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, వార్డు సభ్యులు ఆసంపల్లి మధుకర్, వేల్పుల అర్జయ్య, ఏనుగు మోనిక, వేల్పుల రాజేశ్వరి పాల్గొన్నారు. అలాగే బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్, గ్రామ ప్రముఖులు, యువకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సిబ్బందిని అభినందించారు.

## మల్యాలలోఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

మల్యాల /ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం మల్యాల మండలంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల కేంద్రం లో గల ప్రభుత్వ కార్యాలయాలు, కొండగట్టు ఆంజనేయస్వామి ఈవో కార్యాలయం,గ్రామ పంచాయతీలు, బిఆర్ఎస్ బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు, కార్యక్రమంలో అధికారులు, ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేసిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర మంత్రి సీతక్క రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు, పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు 50 శాతం సబ్సిడీపై జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1,400 క్వింటాళ్ల జీలుగ, 50 క్వింటాళ్ల జనుము, 50 క్వింటాళ్ల పిల్లిపెసర విత్తనాలను పంపిణీకి సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పచ్చిరొట్ట పంటల సాగును విస్తరించాలని సూచించారు. అనంతరం గ్రామాల్లో పారిశుద్ధ్య పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక రక్షణ కిట్లను అందజేశారు. కార్మికుల ఆరోగ్యం, భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ఈ కిట్లలో ఒంటి సబ్బులు, బట్టల సబ్బులు, నూనె, మాస్కులు, చేతి తొడుగులు, గమ్ బూట్లు, షాంపూలు తదితర అవసరమైన వస్తువులు ఉన్నాయని పేర్కొన్నారు.

# ఏజెన్సీ చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

## జిఎస్పి వాజేడు మండల అధ్యక్షుడు పద్దం సుధాకర్.

## చట్టాలను నిర్వీర్యం చేస్తున్న అధికార యంత్రాంగం...



**ప్రభాత వార్త వాజేడు** మంగళవారం సోషల్ మీడియా వేదికగా జిఎస్పి వాజేడు మండల అధ్యక్షుడు పద్దం సుధాకర్ మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసి హక్కులను, భూములను పరిరక్షించడానికి రాజ్యాంగం కల్పించిన చట్టాలను పటిష్టంగా అమలు చేయడం చాలా అవసరం ఉందని అన్నారు. దీనివల్ల ఆదివాసీల సంస్కృతికి భంగం కలగకుండా, జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి అన్నారు. ఏజెన్సీ చట్టాల ప్రాముఖ్యత కలిగిన 1/70 భూ బదలాయింపు చట్టం, ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల భూములను గిరిజనేతరులు ఆక్రమించుకోకుండా ఈ చట్టం రక్షణ కల్పిస్తుందనీ అన్నారు. 1/70 చట్టాన్ని అధికారులు కఠినంగా అమలు చేసి, అన్యాక్రాంతమైన భూములను తిరిగి గిరిజనులకు అప్పగించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంత భూములన్నీ గిరిజనేతర్లకు అధికార యంత్రాంగం ధారాదత్తం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఏజెన్సీ భూములు పై రెవెన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని ఏజెన్సీ భూములకు రెవెన్యూ అధికారులు కేవలం కాపలాదారులు గానే ఉండాలి తప్ప అధికారం చలాయించొద్దని ఆయన అన్నారు. అలాగే పెసా చట్టం ప్రకారంగా గ్రామ సభలకు అధికారాలను బలోపేతం చేయడం ద్వారా, స్థానిక వనరులపై గిరిజనులకు పూర్తి హక్కులు లభిస్తాయి, ఏజెన్సీ గ్రామాలలో పీసా గ్రామాల సభల ద్వారానే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు, ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించి షెడ్యూల్డ్ ప్రాంతాల్లో నిర్మిస్తున్న భారీ వాణిజ్య సముదాయాలు, అక్రమ కట్టల పై అధికార యంత్రాంగం నియంత్రణ చర్యలు తీసుకోవాలి కోరారు. ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయడం ద్వారా సమాజంలో అట్టడుగున ఉన్న ఆదివాసులకు న్యాయం జరుగుతుంది మరియు వారి ఆర్థికాభివృద్ధికి బాటలు పడతాయి. ఈ దిశగా ప్రభుత్వాలు, అధికారుల చొరవు చూపాలి ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ చట్టాలు పూర్తి అమలు కోసం గోండ్వానా సంక్షేమ పరిషత్ నిరంతర ఉద్యమాలు చేపడుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

# వాజేడు ఎంపీడీవో గా కృపాకర్

ప్రభాతవార్త వాజేడు

వాజేడు మండలం నూతన ఎంపీడీవో గా కృపాకర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ములుగు డిఆర్డిఏ లో పనిచేస్తూ బదిలీపై వాజేడుకి వచ్చారు. నూతన ఎంపీడీవో కి ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. గతంలో ఇక్కడ ఇన్చార్జ్ ఎంపీడీవో ఒక పని చేసిన శ్రీకాంత్ నాయుడు బదిలీపై చిట్యాల ఎంపీఒగా వెళ్ళినారు. నూతన ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించిన అనంతరం సిబ్బంది సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, సీనియర్ సహాయకులు రెడ్డి, జూనియర్ సహాయకులు చరణ్ తదితరులు ఉన్నారు.



# ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ పోటీ-2026” విజేతలకు బహుమతులు

## ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ విజేతలకు నగదు బహుమతులు అందజేసిన మంత్రి సీతక్క.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, జూన్ 2:** ములుగు జిల్లా ప్రకృతి అందాలు, చారిత్రక వారసత్వం, గిరిజన సంస్కృతి, పర్యాటక విశిష్టతను సృజనాత్మక కంటెంట్ ద్వారా ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా జిల్లాను అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దే అవకాశం ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన పర్యాటక వారోత్సవాల సందర్భంగా జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో చేపట్టిన “ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ పోటీ-2026” విజేతలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ములుగు జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి సీతక్క నగదు బహుమతుల చెక్కులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు పాల్గొన్నారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతాలు, ఆదివాసీ సంస్కృతి, ప్రకృతి సంపద, చారిత్రక వారసత్వాన్ని డిజిటల్ మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలనే లక్ష్యంతో ఈ పోటీని నిర్వహించారు. యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర, లక్నవరం ఉయ్యాల వంతెన, బొగత జలపాతం, గిరిజన సంప్రదాయాలపై రాష్ట్ర వ్యాప్తంగా పలువురు కంటెంట్ సృష్టికర్తలు సృజనాత్మక రీల్స్ రూపొందించి సమర్పించారు. పోటీలో మంగపేట మండలం చేరుపల్లి కొత్తపేట గ్రామానికి చెందిన గాజుల శ్రావణ్ కుమార్ ప్రథమ స్థానంలో నిలిచి రూ.21 వేల బహుమతి అందుకోగా, ఏటూరునాగారం మండలం రోహిర్ గ్రామానికి చెందిన పగిడి రాకేష్ ద్వితీయ స్థానంలో నిలిచి రూ.15 వేల బహుమతి అందుకున్నారు. వరంగల్ జిల్లా మామునూర్‌కు చెందిన గొల్లపెల్లి కావ్య తృతీయ స్థానంలో నిలిచి రూ.10 వేల నగదు బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లా ప్రకృతి అందాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, గిరిజన సంస్కృతి రాష్ట్రానికే కాక దేశానికి గర్వకారణమని అన్నారు. రామప్ప దేవాలయం, మేడారం జాతర, లక్నవరం, బొగత జలపాతం, ఏటూరునాగారం అభయారణ్యం వంటి విశిష్ట పర్యాటక ప్రాంతాలను ప్రపంచానికి పరిచయం చేయడంలో యువత కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ మీడియా, డిజిటల్ వేదికలను సృజనాత్మకంగా వినియోగించి ములుగు పర్యాటక వైభవాన్ని కోట్లాది మందికి చేరవేయాలని పిలుపునిచ్చారు.

# మహిళా సంఘాలకు రూ.26 కోట్లకు పైగా ఆర్థిక చేయూత

## మంత్రి సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, జూన్2:** మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళల సాధికారతే సమగ్ర అభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ములుగు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతకు ఊతమిచ్చేలా వివిధ పథకాల కింద రూ.26 కోట్లకు పైగా ఆర్థిక సహాయం, రుణాలు, ప్రోత్సాహకాలను మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా 210 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు అనుసంధానం ద్వారా రూ.20.50 కోట్ల రుణాలను మంజూరు చేశారు. 202425 ఖరీఫ్, రబీ సీజన్లు, 202526 ఖరీఫ్ సీజన్‌లలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కీలక పాత్ర పోషించిన 59 గ్రామ సంస్థలకు రూ.1.89 కోట్ల మార్కెటింగ్ కమిషన్‌ను అందజేశారు. గ్రామీణ కుటుంబాల ఆదాయ వృద్ధి లక్ష్యంగా అమలు చేస్తున్న జీవనోపాధి కార్యక్రమాల కింద 2,022 మంది మహిళా సభ్యులకు రూ.1.59 కోట్ల ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు. అత్యవసర అవసరాల కోసం 105 స్వయం సహాయక సంఘాలకు స్త్రీనిధి ద్వారా రూ.2.20 కోట్ల రుణాలను మంజూరు చేశారు. ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 23 మహిళా సంఘాలకు మెప్మా బ్యాంకు అనుసంధానం కింద రూ.2.15 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మహిళల సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడం ద్వారా కుటుంబాలు, గ్రామాలు, సమాజం అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణిస్తూ ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని తెలిపారు. మహిళా సంఘాలు కేవలం పొదుపు కార్యక్రమాలకే పరిమితం కాకుండా పారిశ్రామిక, వ్యవసాయ అనుబంధ, సేవా రంగాల్లోనూ ముందుకు వచ్చి విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను మరింత విస్తరించుకోవాలని పిలుపునిచ్చారు.



# ఛలో పాకాల కొత్తగూడా...

# పోరు కేక భారీ బహిరంగ సభ

## యావత్ ఆదివాసి యువత యువకులకు తుడుం దెబ్బ పిలుపు





**వెంకటాపురం ప్రభాతవార్త** ఛలో పాకాల కొత్తగూడం బహిరంగ సభకు ఆదివాసులు అత్యధికంగా తరలి రావాలని దెబ్బ మండల అధ్యక్షులు తుర్సా చంటి పిలుపునిచ్చారు. వెంకటాపురం మండల కేంద్రంలో తుడుం దెబ్బ మండల ఉపాధ్యక్షులు కోడెం భరత్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి తుర్సా చంటి మాట్లాడారు .ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై, అక్రమంగా ఎస్టీ జాబితాలో కొనసాగుతున్న లంబాడీలను ఎస్టీ జాబితా తొలగించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ వడ్డీ వ్యాపారస్తులు 20 ఏళ్లగా ఆదివాసి రక్తం తాగుతూ నడ్డి విరుస్తున్నారని వాపోయారు. అక్రమార్కులపై ఉక్కు పాదం మోపేందుకు ఆదివాసి యువత సంసిద్ధంగా ఉండాలంటూ అడవి ని ప్రకృతిని రక్షించుకుంటూ తరతరాలుగా అస్తిత్వం కోసం పోరాడుతూ జల్ జంగిల్ జమీన్ అని ఆదివాసి స్వయంపాలన కోసం పోరుబాట పట్టాలన్నారు. తుడుం దబ్బ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన పోరు కేక భారీ బహిరంగ సభకు జూన్ మూడో తారీఖున గుంజేడు ముసలమ్మ ప్రాంగణం జూనియర్ కాలేజీ గ్రౌండ్ మహబూబాబాద్ జిల్లా పాకాల కొత్తగూడా మండలం లో జరగనున్న ఆదివాసి పోరుకేక భారీ బహిరంగ సభకు ఆదివాసి యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పూనెం చందు, సోడి శ్రీను, గౌరవ అధ్యక్షులు పాయం వెంకటేశ్వర్లు, సుక్రం పవన్, సిద్దు, మరియు ఆదివాసి యువత యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ.

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలము లో నీ ఎలబాక గ్రామములో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కూలీల దాహార్తిని తీర్చేందుకు మంగళవారం ఆ గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఉట్ల దేవయ్య గ్రామ సర్పంచ్ నల్లగొని సరోజన రాజారాం ఆధ్వర్యములో రెండు వందల మంది కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఐలోని తో గ్రామస్థులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మల్లంపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్.

మల్లంపల్లి, ప్రభాతవార్త:



ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఘనంగా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన తెలంగాణ ఉద్యమం నాటి పరిస్థితులను స్మరించుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించిన విషయాన్ని కార్యకర్తలకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి టౌన్ అధ్యక్షుడు చీధర సంతోష్, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, యూత్ నాయకులు మొర్రి రాజు, చోటు, సీనియర్ నాయకులు మనోహర్ స్వామి, మంద కొమ్మాలు నారాయణ, రమేష్, సతీష్, సంపత్, జాని తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చెరువుగట్టులో ప్రత్యేక పూజలు

నార్కెట్ పల్లి ప్రభాతవార్త జూన్ 02



ప్రసిద్ధ సేవ నల్లగొండ జిల్లా, నార్కట్పల్లి మండలం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య కుమారుడు, చిరుమర్తి మనోజ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు వేదాశీస్సులు, తీర్థ ప్రసాదాలు,స్వామివారి శేష వస్త్రాలు అందించారు.ఆయన వెంట మండల యువ నాయకులు ఉన్నారు.

## 50 శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలు

చింతలపాలెం, జూన్ 2 (ప్రభాత వార్త) :

ప్రస్తుత వానాకాలం సీజన్‌లో పచ్చిరొట్టె ఎరువుల సాగును ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం జీలుగ విత్తనాలను 50 శాతం సబ్సిడీపై రైతులకు అందజేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి శశాంక్ ఒక ప్రకటనలో తెలిపారు. చింతలపాలెం మండలానికి 30 క్వింటాళ్ల (100 బస్తాలు) జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. 30 కిలోల బస్తా రైతు వాటా ధర రూ.2,452 మాత్రమేనన్నారు. ఒక బస్తా సుమారు 2 నుంచి 2.5 ఎకరాల విస్తీర్ణానికి సరిపోతుందని తెలిపారు. జీలుగను పచ్చిరొట్టె ఎరువుగా సాగు చేయడం వల్ల నేలలో సేంద్రియ పదార్థం, నైట్రోజన్ స్థాయిలు పెరగడంతో పాటు నేల ఆరోగ్యం మెరుగుపడి పంట దిగుబడులు అధికమవుతాయని వివరించారు. జీలుగ విత్తనాలు అవసరమైన రైతులు జూన్ 3 నుంచి పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో చింతలపాలెంలోని రైతు వేదికను సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా చిరుమర్తి మనోజ్ జన్మదిన వేడుకలు

**కట్టంగూర్, జూన్ 2 ప్రభాతవార్త,** నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య తనయుడు చిరుమర్తి మనోజ్ జన్మదిన వేడుకలను మంగళవారం నాడు అభిమానులు, బిఆర్ఎస్ (టిఆర్ఎస్) నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య చేతుల మీదుగా కేక్ కట్ చేయించి, మనోజ్‌కు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో పలువురు మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొని మనోజ్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యతో పాటు కట్టంగూరు మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ గౌడ్, కట్టంగూరు ఉపసర్పంచ్ అంతటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మంగదుడ్ల వెంకన్న, స్వామి, రాజశేఖర్ పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 18 ఏళ్ల ఖఅనాథ సంతకు మోక్షం!

పసరలో పశువుల సంతకు సర్పంచ్ సుమలత ఊపిరి“

పశువులు,గొర్రెలు, మేకల కష్టాలకు చుక్కెదురు

!!!పసరలో పునరుద్ధరించిన పశువుల సంత:

18 ఏళ్ల నిర్లక్ష్యానికి తెర



**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర గ్రామంలో గత 18 సంవత్సరాలుగా అనాథగా మిగిలిపోయిన పశువుల సంతకు ఎట్టకేలకు మోక్షం లభించింది. 18 ఏళ్ల క్రితంపసర 163 జాతీయ రహదారి ఎర్రగుంట ప్రాంతంలో గ్రామపంచాయతీ పరిధిలో పశువుల సంత ఉండేది. సంతలో ఇలాంటి సౌకర్యాలు లేకపోవడంతో ఏళ్ల తరబడి పట్టించుకునే నాథుడే లేక గొర్రెలు, మేకలు, పశువులు అమ్ముకునే రైతులు నానా ఇబ్బందులు పడుతుండగా, సర్పంచ్ సుమలత చొరవ తీసుకుని సంతను దెయ్యాల వాగు సమీపంలో ఉన్న బతుకమ్మ ప్రాంగణంలో మంగళవారం పునఃప్రారంభించారు.సుమారు రెండు దశాబ్దాల క్రితం ప్రారంభమైన ఈ పశువుల సంత, అటు అధికారుల నిర్లక్ష్యం, ఇటు ప్రజాప్రతినిధుల పట్టింపులేనితనంతో కునారిల్లింది. సరైన సౌకర్యాలు లేక, నీడ లేక, తాగునీరు లేక రైతులు ఎండకు, వానకు అవస్థలు పడేవారు. పశువులను అమ్మాలన్నా, కొనాలన్నా దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.ఈ దుస్థితిని గమనించిన సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ సప్పిడి సంజన, ఈవోసతీష్, వార్డు సభ్యుల సహకారంతో సంత పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. కాంట్రాక్టర్ పసర గ్రామానికి చెందిన సోలం శ్రీదేవి ఆధ్వర్యంలో సంతను తిరిగి ప్రారంభించి, రైతులకు అందుబాటులోకి తెచ్చారు.“18 ఏళ్లుగా మా కష్టాలు ఎవరూ పట్టించుకోలేదు. సంతలో కనీసం నీడ కూడా లేక పశువులతో పాటు మేము కూడా నానా అవస్థలు పడ్డాం. ఇప్పుడు సర్పంచ్ దయవల్ల మళ్లీ సంత మొదలైంది“ అని పశువుల వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సంత పునరుద్ధరణతో స్థానిక రైతులతో పాటు చుట్టుపక్కల(46) గ్రామాల వారికి కూడా ఎంతో మేలు జరుగుతుందని సర్పంచ్ సుమలత తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. దశాబ్దంన్నర నిర్లక్ష్యానికి తెరదించి, పశువుల సంతకు పునర్వైభవం తెచ్చిన సర్పంచ్ చొరవను, మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## మండలంలో ఇందిరమ్మ సంబురం

ఒకే రోజు 98 ఇళ్లలోకి పేదలు, రూ.8 కోట్ల పనులకు

శంకుస్థాపన మంత్రి సీతక్క



**గోవిందరావుపేట ప్రభాతవార్త** పేదోడి సొంతింటి కలను నిజం చేస్తూ, గోవిందరావుపేట మండలం పండుగ వాతావరణాన్ని తలపించింది. మంగళవారం ఒకే రోజు మంత్రి సీతక్క రెండు కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. రంగాపూర్ సర్పంచ్ ఆధ్వర్యంలో 27 మంది పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేయగా, రాఘవపట్నంఇప్పలగడ్డలో రూ.4.80 కోట్లతో నిర్మించిన 98 ఇళ్లలోకి లబ్ధిదారులతో కలిసి సామూహిక గృహప్రవేశం చేశారు.అంతేకాదు, రూ.8 కోట్లతో జాతీయ రహదారి163 నుండి రాఘవపట్నం వరకు రోడ్డు విస్తరణ, జంపన్న వాగుపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు మేడారం జాతరకు వెన్నెముక కానుందని మంత్రి పేర్కొన్నారు.“అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతాం. ఇది పేదల ప్రభుత్వం“ అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారులు మంత్రిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి గ్రామస్తులతో కలిసి భోజనం చేసి ముచ్చటించారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ సంపత్ రావు, గ్రంథాలయ చైర్మన్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కళ్యాణి, సర్పంచ్ రామ్మోహన్, రంగాపూర్ సర్పంచ్ సమ్మక్క, మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, పసర సర్పంచ్ భూక్య సుమలత, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ సొసైటీ మాజీ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, జెట్టి సోమయ్య, దాసరి సుధాకర్, చింత క్రాంతి, వాసం శ్రవణ్, తండ కృష్ణ, గొంది కిరణ్, జక్కు రణదీప్ గౌడ్, పులిగుజ్జు వెంకన్న, సప్పిడి సతీష్ రెడ్డి, ఏడుకొండలు, కంచర్ల కృష్ణ ప్రసాద్, బుర్ర నరేందర్ గౌడ్, కుంజ నారాయణ, యన మద్దినేని శ్రీనివాస్, అభిలాష్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బీ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు.

మంగపేట మే 2, ప్రభాతవార్త.



మంగపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగపేట గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు నూనె లింగయ్య ఆధ్వర్యంలో జరగగా ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, మంగపేట మండల పార్టీ మాజీ అధ్యక్షులు, జిల్లా సీనియర్ నాయకులు కుడుముల లక్ష్మి నారాయణ హాజరై, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళులర్పించారు, అనంతరం గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు నూనె లింగయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం మాజీ సర్పంచ్, ఎంపీటీసీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు, జిల్లా సీనియర్ నాయకులు కుడుముల లక్ష్మి నారాయణ బీ ఆర్ ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ,మాజీ పి ఏ సీ ఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, పి ఏ సీ ఎస్ మాజీ డైరెక్టర్ సింగరబోయిన నర్సయ్య, మైనార్టీ సీనియర్ నాయకులు అయూబ్, అఫ్జల్ అన్వర్, నిజాం మహిళా సీనియర్ నాయకురాలు కాటూరి సుగుణ, తిరుపతమ్మ, యూత్ నాయకులు పిల్లలమర్రి వేణు, లంజపల్లి సారయ్య, పార్టీ నాయకులు పలిన రమేష్, కొమురవెల్లి, యాదగిరి, పాల్గొన్నరు.

## లక్షా ఎనిమిది వేలు ఏమయ్యాయి..?

పసర పంచాయతీలో నిధులు మాయం..?

హోటల్ బిల్లుల చాటున అభివృద్ధి పనులా..?

ఏఈ, సర్పంచ్‌పై అనుమానపు వేలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త** గ్రామ అభివృద్ధి పేరుతో వచ్చిన లక్షా ఎనిమిది వేల రూపాయల ప్రజాధనం గల్లంతయ్యింది. పసర గ్రామపంచాయతీలో నిధుల గోల్‌మాల్ బట్టబయలైంది.గ్రామంలో నల్లాల పైపులైన్ పనులు చేశామని, ఇతర అభివృద్ధి పనులు నడిపించామని కాగితాలపై లెక్క చూపి, అసలు మాత్రం ఒక హోటల్ యజమాని పేరుతో రూ.1,08,000 చెక్కు రాయించి డ్రా చేసిన వైనం ఇప్పుడు గ్రామంలో కలకలం రేపుతోంది.

### ఎంబీ బుక్‌లో మాయాజాలం

అభివృద్ధి పనులు జరగకుండానే జరిగినట్లు మెజర్మెంట్ బుక్‌లో నమోదు చేసి, దొంగ బిల్లులు సృష్టించారన్నది గ్రామస్థుల ప్రధాన ఆరోపణ. ప్రజాధనాన్ని ఇష్టారాజ్యంగా పంచుకుని, రికార్డుల్లో మాత్రం పనులు చూపించడం పరిపాటిగా మారిందని మండిపడుతున్నారు.

**ఏఈ, సర్పంచ్ పాత్రపై నీలినీడలు..?** ఈ మొత్తం వ్యవహారంలో అసిస్టెంట్ ఇంజనీర్, సర్పంచ్, పాలకవర్గ సభ్యుల హస్తం ఉందనే అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. గతంలో గ్రామసభలో చేసిన తీర్మానాలను సైతం బుట్టదాఖలు చేసిన పాలకవర్గంపై అధికారుల ఉదాసీనత గ్రామస్థుల ఆగ్రహానికి కారణమవుతోంది.

**విచారణ జరపండి.. లేదంటే రోడ్డెక్కుతాం** నిధుల దుర్వినియోగంపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా కళ్లు తెరవకపోతే, పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

**ప్రజాధనం పారదర్శకత శూన్యం** ఎన్నికలప్పుడు అభివృద్ధి అంటూ ఊదరగొట్టే నేతలు, గద్దెనెక్కాక ప్రజాధనాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి పైసాకు లెక్క చెప్పాల్సిన పాలకులే దోపిడీకి తెరలేపితే ఇక సామాన్యుడి బతుకు ఎటు..? అని ప్రశ్నిస్తున్నారు.